




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 280 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం ఆదివారం 16 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 280 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM SUN 16 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


80 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

## వికాసం నుంచి వైభవం వైపు

### ఏపీ


### సీఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం





- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమరావతిలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దామని పిలుపు
- గత పాలనలోని విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామన్న సీఎం
- రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు, వచ్చే ఏడాది పోలవరం పూర్తిపై హామీ
- వివిధ శాఖల శకటాల ప్రదర్శన, ప్రతిభావంతులైన పోలీసులకు పతకాల ప్రదానం





## లోక్ భవన్‌లో గవర్నర్ 'ఎట్ హోం'..

### సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు

- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లోక్ భవన్‌లో 'ఎట్ హోం'
- గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో తేనీటి విందు
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- పాల్గొన్న మంత్రులు, న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు
- గవర్నర్, ముఖ్యమంత్రి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు

వివరాలు 2లో..








## సప్తధార.. సంకల్పం

### ..ఇదే అభివృద్ధికి దిక్సూచి



ప్రధాని మోదీ సరికొత్త నినాదం

### జెన్‌జీకి అధిక ప్రాధాన్యం

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
- యావత్ ప్రపంచం ముందు మనకున్న సవాల్ ఇదే
- 140 కోట్ల మంది పౌరుల కృషి, ప్రయత్నంతో లక్ష్యాన్ని చేరుతాం.
- భారత్ ధైర్యానికి నిదర్శనంగా నిలవాలి
- 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం హైలైట్స్

వికసిత్ భారత్-2047 లక్ష్యసాధనకు ఏడు రంగాలే అభివృద్ధికి సప్తధారలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో 'సప్తధార శక్తి' పేరుతో ఉత్పాదకత నుంచి వ్యవసాయం, సాంకేతికత నుంచి రక్షణ, గ్రీన్ ఎనర్జీ నుంచి సాంస్కృతిక ప్రభావం వరకు ఏడు కీలక రంగాలపై దేశ భవిష్యత్ నిర్మాణాన్ని కేంద్రీకరిస్తున్నట్లు వెల్లడించారు. యువశక్తినే ఈ మార్పునకు ప్రధాన చోదకశక్తిగా పేర్కొంటూ.. 2047 నాటికి భారతన్ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

ఉత్పాదక రంగం వ్యవసాయ, ఆహార భద్రత సాంకేతికత, ఆవిష్కరణలు ఇన్ఫ్రాస్ట్రక్చర్, కనెక్టివిటీ శక్తి రక్షణ శక్తి గ్రీన్ ఎనర్జీ కల్చర్ ఇన్ఫ్లూయిన్స్, సాఫ్ట్ పవర్
ఈ ఏడు రంగాలు కలిసికట్టుగా పని చేసినప్పుడే 2047 నాటికి వికసిత్ భారత్ కల సాకారం అవుతుంది..
-వరేంద్ర మోదీ, భారత ప్రధాని

మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేసి క్రెడిట్ తీసుకోండి
-విపక్షాలకు ప్రధాని మోదీ పిలుపు

### వికసిత్ భారత్..

2047 లక్ష్యంగా దూసుకెళ్తున్న దేశం

- యువతే... భారత్ బలం
- ఏడాదిలో కోటి మందికి ఏఐ శిక్షణ
- ప్రపంచ ఏఐ నాయకత్వం దిశగా భారత్
- 12 ఏళ్లలో ఆర్థిక శక్తిగా ఎదిగాం
- 2.5 లక్షలకు పైగా స్టార్టప్లు
- నక్సలిజంపై ఉక్కుపాదం




### వందేమాతరం గానంతో.. పులకించిన ఎర్రకోట

మువ్వన్నెల జెండాతో ఉప్పొంగిన దేశభక్తి

- 13వసారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మోదీ
- ఆకాశం నుంచి పూలవాన.. స్వదేశీ ఫిరంగుల మోత
- కెప్టెన్ సోనియా చౌహాన్ నేతృత్వంలో త్రివిధ దళాల వందనం
- జ్ఞానపథంలో 2500 మంది కెడెట్ల అద్భుత ప్రదర్శన
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

## మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి



- విజయవాడలో 80వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని తమ విధానమని మరోసారి స్పష్టీకరణ
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- కులమతాలకు అతీతంగా స్వర్ణాంధ్ర సాధన కోసం పనిచేద్దామని పిలుపు

పెన్ పవర్ డెస్క్:కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమష్టి కృషితో స్వర్ణాంధ్రను సాధించుకుందామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

- మిగతా 2లో

## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది

- కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ కల్యాణ్
- ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదుగుతోందని వ్యాఖ్య
- వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడి
- కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ

బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

- మిగతా 2లో





## ట్వీట్లతోనో, స్పీచ్ లతోనే ఆక్రమించలేరు..

### హర్మూజ్ జలసంధి ఇరాన్‌దే: ట్రంప్ ప్రకటనపై ఇరాన్ కౌంటర్

- హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానన్న ట్రంప్
- ట్రంప్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఇరాన్ మంత్రి కాజెమ్ గరీబాబాడీ
- హర్మూజ్ పై పూర్తి నియంత్రణ తమ చేతుల్లోనే ఉంటుందని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:అంతర్జాతీయ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ దేశాల మధ్య మాటల యుద్ధం ఒక్కసారిగా తీవ్రరూపం దాల్చింది. ఇరాన్‌తో జరుగుతున్న పోరులో విజయం సాధించిన అనంతరం హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

- మిగతా 2లో

## అది మా గొంతును అణచివేసే ప్రయత్నమే



పెన్ పవర్ డెస్క్:కాక్రోచ్ జనతా పార్టీ అధి కారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా శనివారం ఉదయం కొద్దిసేపు నిలిచిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తమ గొంతును అణచివేసే ప్రయత్నం జరిగిందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఉదయం 6.16 గంటలకు ఖాతా తొలగించారని ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు.

- మిగతా 2లో

## చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది

### ఇంటర్న్‌లకు నిర్మలా సీతారామన్ కీలక సందేశం

- ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో నిర్మలా సీతారామన్ సమావేశం
- ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలని నిర్మల సూచన
- మనం చేసే తప్పు ఇతరులకు నష్టం కలిగించవచ్చన్న నిర్మల



- మిగతా 2లో

## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం..

### ఐదుగురు సైనికులు గల్లంతు

- అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు వేర్వేరు విపత్తు ఘటనలు
- కొండచరియలు విరిగిపడి నలుగురు కూలీలు మృతి చెందినట్లు అనుమానం
- ఆకస్మిక వరదలో ఐదుగురు ఆర్మీ జవాన్లు గల్లంతు
- భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టం



- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# వత్తిడిలో సేనాని పవన్ పై పెరుగుతున్న భారం!

జనసేన పార్టీలో అంతా తానే అయి పవన్ కల్యాణ్ చూసుకోవాల్సి వస్తోంది. ఇది ఆయనకు శారీరకంగా, మానసికంగా వత్తిడికి గురి చేస్తుంది. పార్టీని గాడిలో పెట్టే మరో కీలక నేత లేకపోవడం జనసేనకు మైనస్ గా చెప్పాలి. జిల్లాల్లో, నియోజకవర్గాల్లో జనసేన నేతలు, కూటమి పార్టీలతో సయోధ్య లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. దీనికి ప్రధాన కారణం .. పవన్ కల్యాణ్ ఏ నిర్ణయమైనా తానే తీసుకోవాలని భావించడం వల్లనే. అది ఆయనకు మానసిక వత్తిడి తెస్తుందని చెబుతున్నారు. ఇందుకోసం ఒక కమిటీని నియమించి, వారి చేత జిల్లాల్లో నెలకొన్న విభేదాలను పరిష్కరించే బాధ్యతను అప్పగిస్తే చాలా వరకూ పవన్ కల్యాణ్ కు రిలీఫ్ గా ఉంటుందని ఆయన సన్నిహితులు అభిప్రాయపడుతున్నారు.

**ఏ ప్రాంతమయినా కావచ్చు...**

ఒంగోలు కావచ్చు.. నెల్లూరు కావచ్చు... మరో జిల్లా కావచ్చు.. జనసేన, టీడీపీ ల మధ్య, జనసేన నేతల మధ్య విభేదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఏదైనా ఆదిలోనే తుంచి వేస్తే ఎలాంటి రాజకీయ నష్టం జరగదు. కానీ చూసీ చూడనట్లు వ్యవహరించినా, ఒక ప్రకటన చేసి వదిలేసినా నేతల్లో పెద్దగా మార్పు రాదని చెబుతున్నారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలంటే ఒక కమిటీ జనసేనకు అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వివాదం ప్రారంభయిన వెంటనే నిజానిజాలను అక్కడకు వెళ్లి కమిటీ పరిశీలించి స్థానిక నేతలతో మాట్లాడి జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు నివేదిక ఇవ్వొచ్చు. కానీ ఆ పని గ్లాస్ పార్టీలో జరగడం లేదు. అంతా పవన్ కల్యాణ్ దగ్గరుండి, వివరాలను సేకరించి ఆదేశాలు జారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**రెండేళ్లలోనే ఇలా ఉంటే...**

రెండేళ్లలోనే ఇంతగా పరిస్థితులుంటే.. రానున్న కాలంలో మరిన్ని వివాదాలు తలెత్తే అవకాశముంది. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అనేక కారణాలతో గొడవలు తారాస్థాయికి చేరుకునే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు. అలాగని అన్నీ పవన్ కల్యాణ్ దగ్గరుండి వాటిని పరిష్కరించాలంటే అది సాధ్యం కాదు. అందుకే కీలక, నమ్మకమైన నేతలతో ఒక కమిటీని నియమించాలన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. నేరుగా పవన్ కల్యాణ్ ఎంట్రీ ఇచ్చి వివాదాలను పరిష్కరించాలని భావిస్తే మాత్రం అది అసాధ్యం.. ఆచరణ సాధ్యం కాదని జనసేన నేతలు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి సీనియర్ నేతలను కమిటీలో నియమించి వివాదాలు తలెత్తిన జిల్లాకు పంపితే కొంత వరకూ పవన్ కల్యాణ్ కూడా సానుకూలమైన నిర్ణయాలు తీసుకోవచ్చు. లేకుంటే సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ పార్టీకి ఇబ్బందులు తెస్తారని మాత్రం చెప్పొచ్చు.

# మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి

- మొదటి పేజి తరువాయి

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని మరోసారి స్పష్టం చేశారు. "ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. మనం అడ్రస్ లేని వాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి" అని ఆయన పునరుద్ఘాటించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం**

విద్యా వ్యవస్థలో తాము చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయని మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని గర్వంగా ప్రకటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్లు, డొక్కా సీతమ్మ గారి పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో రాజకీయాలకు తావు లేకుండా చేశామని, పాఠ్యపుస్తకాలపై కానీ, పాఠశాలల వద్ద కానీ ఎక్కడా ముఖ్యమంత్రి లేదా తన ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. చరిత్రలో తొలిసారిగా, పదో తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫోటోలతో ప్రకటనలు ఇచ్చామని గుర్తుచేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించినట్లు వెల్లడించారు.

**మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం**

లక్షలాది మంది త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని లోకేశ్ అన్నారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాశ్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను ఎగురవేయడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. తన తాత, స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీద ఉన్న జిల్లాలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడం అరుదైన గౌరవమని తన వ్యక్తిగత ఆనందాన్ని పంచుకున్నారు. విజయవాడ నగరం విద్య, కళలకు నిజమైన రాజధాని అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అది మా గొంతును అణచివేసే ప్రయత్నమే

- మొదటి పేజి తరువాయి

6.45 గంటలకు ఖాతాను పునరుద్ధరించినట్లు మరో పోస్టులో తెలిపారు. ఇలాంటి చర్యలకు తాము భయపడమని దీప్కే పేర్కొన్నారు. తమను అడ్డుకోవాలనుకునేవారు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంచుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించడానికి ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. "స్కూల్ ఠీక్ కరో" ప్రారంభం దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏ పార్టీ అధికారంలో ఉన్నా మారడం లేదని దీప్కే అన్నారు. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలోని తన సొంత గ్రామమైన సంతుక్ పింప్రీ నుంచి "స్కూల్ ఠీక్ కరో" (ూఎష్ట్రశీశీశ్రీ ఎష్ట్రఱఎ ఖుతీశీ) ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై తల్లిదండ్రులు, గ్రామస్థులు, సర్పంచ్‌లు సామాజిక తనిఖీలు చేసి నిలదీయాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. భారీ ప్రచారాలకు ఖర్చు చేసే డబ్బును గ్రామీణ పాఠశాలలు, విద్యార్థుల కోసం వెచ్చిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం కోసం తాము బృందాలను ఏర్పాటు చేశామని, వారు గ్రామాలను సందర్శించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్నా గ్రామీణ విద్యార్థులు పాఠశాలల్లో కనీస సౌకర్యాల కోసం ఇంకా ఎదురుచూసే పరిస్థితి ఉండకూడదని దీప్కే పేర్కొన్నారు.

## ట్వీట్లతోనో, స్పీచ్ లతోనే ఆక్రమించలేరు..

- మొదటి పేజి తరువాయి

ఈ వ్యాఖ్యలపై ఇరాన్ విదేశాంగ శాఖ అత్యంత ఘాటుగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా మండిపడిన ఇరాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి కాజెమ్ గరీబాబాడీ, ఒక సోషల్ మీడియా ట్వీట్ ద్వారానో, యుద్ధనౌకలతో బెదిరించడం ద్వారానో లేదా ఎన్నికల ఉపన్యాసాలతోనో హర్మూజ్ జలసంధిని ఎవరూ ఆక్రమించలేరని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధి ఇరాన్‌దేనని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్ విధించిన షరతులను అంగీకరించే వరకు జలసంధిని మూసివేయడం లేదా తెరవడం పూర్తిగా ఇరాన్ కమాండ్ నియంత్రణలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతానికి పైగా జరిగే ఈ వ్యూహాత్మక మార్గంలో అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది.

# సప్తధార.. సంకల్పం

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి ప్రసంగించారు. దేశం సరికొత్త సంకల్పంతో ముందుకు సాగుతోందని చెబుతూ, 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక రోజున స్వాతంత్ర్య సమరయోధులకు, విప్లవకారులకు, మహాత్మా గాంధీకి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "ఇదొక చారిత్రాత్మక దినం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎర్రకోట ప్రాకారాల నుంచి 'వందేమాతరం' గీతం వినిపించడం ఇదే ప్రథమం. ఈ రోజు ప్రతి ఒక్కరి హృదయంలో వందేమాతరం ప్రతిధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో మువ్వన్నెల జెండా ఎగురుతోంది, ప్రతి మదిలోనూ త్రివర్ణ పతాకం నిలిచి ఉంది" అని అన్నారు.

దేశ ఆర్థిక ప్రగతిని వివరిస్తూ.. "ఒకప్పుడు మనల్ని 'ఫ్రాజైల్ ఫైవ్' (అతి బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థలు) దేశాల్లో ఒకటిగా లెక్కించేవారు. కానీ, కేవలం 12 ఏళ్లలోనే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. గడిచిన 12 ఏళ్లుగా ప్రతి ఒక్కరూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి కృషి చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం భారత్ పెద్ద కలలే కన్నది, కానీ ఆశించిన వేగంతో ప్రగతి సాధించలేకపోయాం. ఈ రోజు భారత్ అపూర్వమైన వేగం, ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకెళతోంది. ఇప్పుడు 140 కోట్ల భారతీయుల సంకల్పాన్ని ఏ శక్తీ ఆపలేదు" అని మోదీ ఉద్ఘాటించారు. భవిష్యత్ లక్ష్యాలపై మాట్లాడుతూ.. "మన కలలు, సంకల్పాలు పెద్దవిగా ఉండాలి. అప్పుడే మన సామర్థ్యాలు ఉన్నత శిఖరాలకు చేరుతాయి. భారత్ సరికొత్త శిఖరాలను అధిరోహించడానికి పెద్ద కలలు కంటోంది. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందేలా నేను చూస్తాను. అత్యధిక జనాభా కలిగిన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు, ప్రపంచం మనల్ని కచ్చితంగా భిన్నంగా చూస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

ఇటీవల దేశంలోని కొన్ని ప్రాంతాల్లో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల నష్టపోయిన కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనని, వారికి యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు.

**'సప్తధార'.. భారత్ అభివృద్ధికి మోదీ మాస్టర్‌ప్లాన్ ఇదే!**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ భవిష్యత్ అభివృద్ధికి కీలకమైన ఏడు రంగాలను 'శక్తి సప్తధార'గా అభివర్ణించారు. దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడంతో పాటు అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఈ ఏడు శక్తులను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మోదీ.. తయారీ రంగం, రైతులు, సాంకేతికత, గతిశక్తి, రక్షణశక్తి, హరిత ఇంధనం, సాఫ్ట్ పవర్‌ను భారత్ బలాలుగా పేర్కొన్నారు. ఈ రంగాల్లో వేగంగా ముందుకు సాగితే దేశ వృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని చెప్పారు.

1. **తయారీ రంగం:** భారత్ భవిష్యత్ వృద్ధికి తయారీ రంగమే కీలకమని మోదీ అన్నారు. విడిభాగాలతో పాటు పూర్తి ఉత్పత్తులను దేశంలోనే తయారు చేయాలని సూచించారు. నాణ్యత, తక్కువ ఖర్చు, భారీ ఉత్పత్తితో ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్ కీలకంగా మారాలని పిలుపునిచ్చారు.
2. **రైతులు:** వ్యవసాయం, ఆహార శుద్ధి రంగాలకు మరింత ఊతమివ్వాలని ప్రధాని చెప్పారు. భారత రైతులకు ప్రపంచ మార్కెట్లు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ఎగుమతులను పెంచాలని సూచించారు. చిరుధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలను ప్రపంచ బ్రాండ్లుగా మార్చాలని అన్నారు.
3. **సాంకేతికత:** కొత్త సాంకేతికతలు, డేటా సెంటర్లు, రోబోటిక్స్‌లో భారత్ ప్రపంచ కేంద్రంగా ఎదగాలని మోదీ ఆకాంక్షించారు. యూపీఐతో భారత సామర్థ్యం ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. దేశంలో తయారైన 6జీ సాంకేతికతను దేశవ్యాప్తంగా విస్తరించాలని సూచించారు.
4. **గతిశక్తి:** దేశంలో రవాణా, అనుసంధాన వ్యవస్థలను మరింత వేగవంతం చేయాలని మోదీ అన్నారు. కొత్త రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మెరుగైన మౌలిక వసతులతో వ్యాపారాలకు మరింత ఊతం లభిస్తుందని చెప్పారు.
5. **రక్షణశక్తి:** రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశంలోనే రక్షణ పరికరాల తయారీని పెంచాలని సూచించారు. డ్రోన్లు, డ్రోన్ నిరోధక సాంకేతికతలపై పెట్టుబడులు పెంచాలని అన్నారు.
6. **హరిత ఇంధనం:** హరిత ఇంధన రంగాన్ని భారత్ అభివృద్ధికి కీలక శక్తిగా మోదీ పేర్కొన్నారు. ఈ రంగంలో కొత్త ఆవిష్కరణలకు పెద్దపీట వేయాలని సూచించారు. భవిష్యత్ ఇంధన అవసరాలను తీర్చేందుకు హరిత ఇంధనంపై దృష్టి పెట్టాలని అన్నారు.
7. **సాఫ్ట్ పవర్:** యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్ భారత్ సాఫ్ట్ పవర్‌ను పెంచుతాయని మోదీ చెప్పారు. సృజనాత్మక రంగాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. పర్యాటక రంగంలోనూ భారత్‌కు ఉన్న అవకాశాలను మరింతగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**నక్సలిజం అంతమైంది.. కానీ 'దిమాగీ నక్సల్స్' ఇంకా ఉన్నారు: మోదీ**

దేశంలో సాయుధ నక్సలిజం, మావోయిస్టు హింసను దాదాపుగా అంతం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అయితే మావోయిస్టు భావజాలం మాత్రం ఇంకా కొనసాగుతోందని హెచ్చరించారు. ఆ ఆలోచనా విధానంతో ఉన్న వారిని 'దిమాగీ నక్సల్స్'గా పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, సమాజంలో హింస, అశాంతిని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించడంలో ప్రభుత్వం విజయం సాధించిందని ప్రధాని చెప్పారు. దశాబ్దాలుగా దేశాన్ని వేధించిన ఈ సమస్య నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని అన్నారు. అయితే సాయుధ నక్సల్స్ అంతమైనా వారి భావజాలం పూర్తిగా అంతం కాలేదని పేర్కొన్నారు. మావోయిస్టు ఆలోచనా విధానం ఉన్న కొందరు సంస్థలు, వ్యవస్థల్లోకి చొరబడి ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిని గుర్తించి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజే దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తి చేయాలని నిర్ణయించుకున్నామని మోదీ తెలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు నక్సలిజం దేశంలోని అనేక ప్రాంతాలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. యువత, కుటుంబాలు, భద్రతా బలగాలు ఈ హింసతో తీవ్రంగా నష్టపోయాయని చెప్పారు. తుపాకీ భయంతో ప్రజలను బందీలుగా మార్చిన పరిస్థితులు ఉండేవని, రాజ్యాంగ వ్యవస్థను బలహీనపరిచేందుకు మావోయిస్టులు ప్రయత్నించారని ఆరోపించారు. ప్రస్తుతం నక్సలిజం చివరి దశలో ఉందని, పూర్తిగా నిర్మూలించే దిశగా వేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.

సాయుధ నక్సలిజంపై పోరాటంతోనే తమ పని పూర్తికాదని మోదీ స్పష్టం చేశారు. మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసే వ్యక్తులు హింస, అరాచకాన్ని ప్రోత్సహించేందుకు వివిధ మార్గాలను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. సమాజాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించే ఇలాంటి వారిని గుర్తించి ఒంటరి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా నక్సలిజం నిర్మూలనను ప్రశంసించారు. దశాబ్దాలుగా దేశానికి తీవ్ర సవాలుగా ఉన్న నక్సలిజాన్ని అంతం చేయడం గొప్ప విజయమని అన్నారు. గతంలో నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని పేర్కొన్నారు. బస్తర్ ఒలింపిక్స్, బస్తర్ పండుగ వంటి కార్యక్రమాల్లో స్థానిక ప్రజల భాగస్వామ్యం పెరగడం మార్పునకు నిదర్శనమని తెలిపారు.

# వికాసం నుంచి వైభవం వైపు ఏపీ

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు మువ్వన్నెల జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. రాష్ట్రాన్ని వికాసం నుంచి వైభవం వైపు, సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనకు ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు సంకల్పం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

"భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. దశాబ్దాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యం. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు కన్న కలలను సాకారం చేసి, 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలబెడదాం. ఈ దేశానికి మనమేం ఇవ్వగలమని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్, మనం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఐక్యంగా ఈ లక్ష్యాలను సాధిద్దాం" అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

**గత పాలన విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు**

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా విధ్వంసానికి గురైందని, వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత పాలకుల అహంకారం, అవినీతి, అరాచకాలతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను స్వీకరించాం. గత 26 నెలల్లో విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి స్థిరత్వం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే మా లక్ష్యం. ప్రజల మద్దతు, కూటమి ఐక్యత, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కొత్త ఊపిరి పోశాం" అని తెలిపారు. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి అన్ని అంశాల్లో కేంద్రం సహకరిస్తోందన్నారు. గత ప్రభుత్వ అప్పులను రీషెడ్యూల్ చేసి రూ.8,269 కోట్లు ఆదా చేశామని, రాష్ట్ర వృద్ధి రేటును 11.3 శాతానికి పెంచామని వివరించారు.

**పెట్టుబడుల వెల్లువ, ఉద్యోగాల కల్పన**

పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపేందుకు 28 కొత్త పారిశ్రామిక విధానాలు తీసుకొచ్చామని సీఎం తెలిపారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం. ఇప్పటికే రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా, వాటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. తద్వారా 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, దాల్మియా సిమెంట్, హీరో, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి అనేక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయి. 36 రోజుల్లోనే ఆమ్కా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులిచ్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను నిరూపించాం. యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇకపై ఏటా డీఎస్సీ ఉంటుంది. ఇప్పటికే 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం" అని సీఎం పేర్కొన్నారు.

**వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట**

'అన్నదాత సుఖీభవ' కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని, వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. "లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. మదనపల్లెలో త్వరలో హార్టికల్చర్ యూనివర్సిటీకి శ్రీకారం చుడతాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నాం. గత 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టులపై రూ.25 వేల కోట్లు ఖర్చు చేశాం. మరో మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశాం. 30 ఏళ్ల కల అయిన వెలిగొండ ఫేజ్–1ను త్వరలో ప్రారంభిస్తున్నాం. వంశధార–నాగావళి అనుసంధానం 73 శాతం పూర్తయింది. వచ్చే ఏడాది పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం" అని హామీ ఇచ్చారు.

**అభివృద్ధి, సంక్షేమంలో సమతుల్యత**

రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని సీఎం వివరించారు. రాష్ట్రంలో రూ.64 వేల కోట్ల రైల్వే పనులు, రూ.38 వేల కోట్ల హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీకగా అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మిస్తామన్నారు. మహిళా సాధికారతకు 'స్వయం బ్రాండ్', పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చామని పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, నకిలీ మద్యంపై ఉక్కుపాదం వంటి చర్యలు తీసుకున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.30,849 కోట్ల బకాయిలు చెల్లించామని, ప్రజా భద్రతలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని స్పష్టం చేశారు. 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ద్వారా గంజాయి, డ్రగ్స్‌ను అణిచివేస్తున్నామని తెలిపారు.

ఈ వేడుకల్లో భాగంగా ఏపీఎస్పీ, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళాలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ విద్యార్థులు నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు పోలీసు అధికారులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి పతకాలను ప్రదానం చేశారు.

## లోక్ భవన్‌లో గవర్నర్ 'ఎట్ హోం'..

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులను గవర్నర్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్, ముఖ్యమంత్రి ఇరువురూ ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గవర్నర్ దంపతులు ఆహ్వానితులకు తేనీటి విందు ఇచ్చారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగా ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సైనిక అధికారులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖుల రాకతో లోక్ భవన్ ప్రాంగణం పండుగ వాతావరణంలో సందడిగా మారింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. అనారోగ్యం కారణంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కాకినాడలో ఇవాళ స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ లో పాల్గొన్న అనంతరం పవన్ తీవ్ర జ్వరంతో బాధపడుతుండడంతో, ఆయన ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొనడంలేదని జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

# వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది

అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే, మరో తరం దానిని కాపాడిందని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్' సంకల్పంలో ఏపీ కూడా తనదైన కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు పవన్ కల్యాణ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్) కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె యువతకు ముఖ్యమైన సందేశం ఇచ్చారు. "మీరు ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలి. ఎందుకంటే చిన్న తప్పు కూడా వేరొకరికి తీవ్ర పరిణామాలు కలిగించవచ్చు" అని ఆమె చెప్పారు. మోటార్‌సైకిల్ తయారీలో ఒక చిన్న భాగంలో తప్పు జరిగితే, కొనుగోలు చేసిన వ్యక్తికి ప్రమాదం, నష్టం కలగవచ్చని ఉదాహరణగా చెప్పారు. బ్యాంకింగ్ రంగంలో కూడా ఒక వెయ్యి రూపాయల బదులు లక్ష రూపాయలు పంపితే నష్టం ఎవరికి వస్తుందని ప్రశ్నించారు. డిజిటల్ సమాచారం నిర్వహణలో తప్పు జరిగితే కస్టమర్‌కు కొత్త సమస్యలు వస్తాయని హెచ్చరించారు. "మీరు నష్టపోరు, వేరొకరు భరించాల్సి వస్తుంది. కాబట్టి ప్రతి క్షణం పరిపూర్ణంగా పని చేయండి" అని ఆమె సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుంచి వచ్చిన ఇంటర్న్‌లు పరిశ్రమ అనుభవం, నైపుణ్యాలు సంపాదిస్తున్నారని నిర్మలా సీతారామన్ అభినందించారు. పీఎంఐఎస్ పథకం ద్వారా యువతకు భారత్‌లోని టాప్ 500 కంపెనీల్లో 12 నెలల హ్యాండ్స్–ఆన్ అనుభవం లభిస్తోందని, విద్యా–పరిశ్రమ మధ్య గ్యాప్‌ను తగ్గించడమే దీని లక్ష్యమని తెలిపారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం..

# ఐదుగురు సైనికులు గల్లంతు

అరుణాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శుక్రవారం సాయంత్రం వేర్వేరు జిల్లాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతవగా, నలుగురు కూలీలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడమే ఈ దుర్ఘటనలకు ప్రధాన కారణం.

దిబాంగ్ వ్యాలీ జిల్లాలోని పసు పానీ ఆర్మీ క్యాంపులో ఈ ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం కారణంగా వచ్చిన ఆకస్మిక వరద, 5వ గ్రెనేడియర్‌కు చెందిన రెండు షెల్టర్లను ముంచెత్తింది. ఈ వరద ఉద్ధృతిలో ఏడుగురు సైనికులు కొట్టుకుపోగా, వారిలో ఇద్దరిని సిబ్బంది సురక్షితంగా రక్షించారు. గల్లంతైన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు, అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో మరో దుర్ఘటన చోటుచేసుకుంది. కియోజరింగ్–బయాచింగ్ రహదారి నిర్మాణ పనుల వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ శిథిలాల కింద పలువురు చిక్కుకోగా, నలుగురు కార్మికులు మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. ఈ రెండు ఘటనల సమాచారం అందిన వెంటనే, సమీపంలోని పోస్టుల నుంచి సహాయక బృందాలు రంగంలోకి దిగి గాలింపు, సహాయక చర్యలు చేపట్టాయి.

# రాజమహేంద్రవరంలో జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేష్

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి







**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 15:**స్వర్ణాంధ్రప్రదేశ్, వికసిత్ భారత్ సాధన లక్ష్యాలుగా తూర్పుగోదావరి జిల్లా ప్రగతి పథంలో పయనిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా స్థాయి వేడుకలను స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. ముందుగా ఆయన జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, స్వర్ణాంధ్రప్రదేశ్, వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాను అన్ని రంగాల్లో శరవేగంగా ప్రగతి పథంలో నడిపిస్తున్నాయని స్పష్టం చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో తూర్పుగోదావరి జిల్లా మహోజ్వల కీలక పాత్ర పోషించిందని, ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలని ఆయన గుర్తుచేశారు. వివిధ రంగాలలో జిల్లా సాధించిన ప్రగతిని, జిల్లాలో అమలౌతున్న సంక్షేమ కార్యక్రమాలనూ వివరిస్తూ,
వ్యవసాయ రంగానికి సంబంధించి, అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో 1,33,056 రైతుల కుటుంబాలకు రూ. 66.58 కోట్లు, పిఎం కిసాన్ ద్వారా 1,10,290 మంది రైతులకు రూ. 22.06 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో 40,850 మందికి రూ. 1,376 కోట్ల పంట రుణాలు, 20,051 మందికి రూ. 1,718 కోట్ల టర్మ్ లోన్లు, 1,906 కౌలు రైతులకు రూ. 12.53 కోట్లు అందించినట్లు ఆయన వెల్లడించారు. విద్యా, వైద్య రంగాలలో సాధించిన ప్రగతిని వివరిస్తూ, తల్లికి వందనం పథకం ద్వారా 2,62,218 మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ. 341 కోట్లు జమ చేశామని మంత్రి తెలిపారు. డొక్కా సీతమ్మ బడి భోజన పథకానికి ఏటా రూ. 43.15 కోట్లు వెచ్చించి 98,091 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, 5,628 మంది జూనియర్ కళాశాల విద్యార్థులకు భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, డా. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఈ ఏడాది ఇప్పటివరకు రూ. 65.67 కోట్ల విలువైన 33,026 ఉచిత శస్త్రచికిత్సలు, వైద్య సేవలు అందించినట్లు వివరించారు. సంక్షేమంలో భాగంగా, ఎన్టీఆర్ భరోసా కింద 2,67,217 మందికి ప్రతినెలా 1వ తేదీన రూ. 118 కోట్లు పింఛన్ల రూపంలో పంపిణీ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ పథకం కింద 1.40 లక్షల కుటుంబాలకు 34 లక్షల 57 వేల పనిదినాలు కల్పించి, వేతనాల కోసం రూ. 97 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వివరించారు. గృహ నిర్మాణం, పౌర సరఫరాలు మరియు మౌలిక సదుపాయాల గురించి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0 ద్వారా 63,031 ఇళ్ల నిర్మాణం చేపట్టగా, 38,837 పూర్తయ్యాయని, టిడ్కో ద్వారా 12,432 ఇళ్లు నిర్మించి 9,772 మంది లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. పౌర సరఫరాల శాఖ ద్వారా జిల్లాలో 6.58 లక్షల మంది రేషన్ కార్డుదారులకు నిత్యావసరాలు అందిస్తున్నామని, దీపం-2 పథకం కింద 20,32,191 ఉచిత వంటగ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసి రూ. 162 కోట్ల లబ్ధి చేకూర్చామని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 10 అన్నా క్యాంటీన్లు విజయవంతంగా నడుస్తున్నాయని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా, పల్లె పండుగ 2.0 కింద రూ. 262 కోట్లతో 655 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణానికి పనులు చేపట్టామని, జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 128 కోట్లతో 66,744 గృహాలకు తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశామని వివరించారు. మహిళా సాధికారత, ప్రజా రవాణా మరియు పర్యాటక రంగాలపై మంత్రి తన ప్రసంగంలో కీలక గణాంకాలను పంచుకున్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా 2.89 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసి రూ. 92.30 కోట్ల లబ్ధి పొందారని, అలాగే 3,102 గ్రామీణ స్వయం సహాయ సంఘాలకు రూ. 519 కోట్లు, 721 పట్టణ సంఘాలకు రూ. 129 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలుగా అందించామని తెలిపారు. జిల్లా పర్యాటకాభివృద్ధికి రూ. 94.44 కోట్లతో 'అఖండ భారత్ గోదావరి ప్రాజెక్ట్' చేపట్టామని, అలాగే 2027 గోదావరి పుష్కరాల కోసం రూ. 2,643 కోట్లతో పనులు ప్రతిపాదించినట్లు మంత్రి వెల్లడించారు. చివరగా, ప్రజలందరి భాగస్వామ్యంతో తూర్పుగోదావరి జిల్లాను ప్రగతి పథంలో నడిపించి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా ముందుకు సాగుదామని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పోలీస్, ఎన్సీసీ దళాలు లయబద్ధంగా నిర్వహించిన సాంప్రదాయ కవాతు హాజరైన ప్రజలను ఆకట్టుకుంది. అలాగే వ్యవసాయ, డి ఆర్ డి ఏ, విద్య పౌరసరఫరాలు, వైద్య ఆరోగ్యం, ఏపీ ఈపీడీసీఎల్ పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్, అగ్నిమాపక శాఖలు తమ తమ కార్యక్రమాల సమాచారంతో ప్రదర్శించిన అలంకృత శకటాలు అలరించాయి. శకటాల ప్రదర్శనలో ఏపీ ఈపీడీసీఎల్ శకటం మొదటి బహుమతి, వైద్య ఆరోగ్యశాఖ శకటం రెండో బహుమతిని, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ శకటం మూడో బహుమతిని అందుకున్నాయి. వేడుకలలో పాఠశాల విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహూతులలో దేశభక్తి భావనలు నింపాయి. ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శన మొదటి బహుమతిని, గిరిజన ఆశ్రమ పాఠశాల, బొమ్మూరు విద్యార్థుల ప్రదర్శన రెండవ బహుమతిని, గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రదర్శన మూడవ బహుమతిని అందుకున్నాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకల ప్రాంగణంలో మత్స్యశాఖ స్కిల్ డెవలప్మెంట్, సర్వే, సాంఘిక సంక్షేమం, బీసీ సంక్షేమం సహకార శాఖలు, డిఆర్డిఏ మెప్మా చేనేత జౌళి, గిరిజన సంక్షేమం, ఐసిడిఎస్, ఆర్టికల్చర్, వ్యవసాయ, పశుసంవర్ధన శాఖలు తదితర శాఖలు తమ పథకాలు, కార్యక్రమాల అంశాలతో ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేసాయి. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలు ద్వారా విశిష్ట సేవలందించిన 561 మంది అధికారులు సిబ్బందికి మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సూపరిండెంట్ డి.నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ జె.మేఘా స్వరూప్, రాజమహేంద్రవరం నగర మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల చౌదరి, డిఆర్ఓ ఎస్ భాస్కర రెడ్డి, అడిషనల్ ఎస్పీ దేవరాజ్ పాటిల్, అసిస్టెంట్ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు విద్యార్థులు, పురప్రజలు పాల్గొన్నారు.

### కొత్తగానిర్మించిన నూతనభవనంలో పోలీసుస్టేషన్



-వి.ఆర్.పురం
ఎస్.ఐ.సాధిక్,పోలీసుసిబ్బంది.

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.15**
గతంలో వి.ఆర్.పురం పోలీసుస్టేషన్,కూనవరం మండలంలోఉండేది. వి.ఆర్.పురంమండలంలో కొత్తగాపోలీసుస్టేషన్,కొరకు నూతనంగా నిర్మించి నఆభవనంలోకి, మార్చినట్లువి.ఆర్.పురం ఎస్.ఐ. సాధిక్,ఒక ప్రకటనలో,తెలిపారు.మండలంలోని రేఖపల్లి,పోలీసుస్టేషన్,కార్యాలయంలోశనివారం వి.ఆర్.పురం ఎస్.ఐ.సాధిక్,పోలీసు సిబ్బంది.ఆ ద్వర్యంలో80 వ.స్వాతంత్ర్యదినోత్సవంవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వి.ఆర్.పు రంఎస్.ఐ.సాధిక్,మాట్లాడుతూ శాంతిభద్రతలుకాపా డడంకోసం, మండలప్రజలకు అందుబాటులోఉంటూ పోలీసుసేవలు అందిస్తామని,వి.ఆర్. పురం ఎస్.ఐ. సాధిక్,స్పష్టంచేశారు .అనంతరంమం డలప్రజాప్రతి నిధులకు,మండలప్రజలకు,శు భాకాంక్షలుతెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244



## వరి పంటకు పంటల బీమా గడువు పొడిగింపు

### ఆగస్టు 31 వరకు అవకాశం: మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్

**గంగవరం ,పెన్ పవర్, ఆగస్టు 15:** ఖరీఫ్--2026 సీజన్లో వరి పంటకు పంటల బీమా చేయించుకునే గడువును ఆగస్టు 31వ తేదీ వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్ తెలిపారు.వాస్తవానికి వరి పంటకు పంటల బీమా చేసుకునే గడువు ఆగస్టు 15తో ముగియాల్సి ఉండగా, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్నినో ప్రభావం, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ గడువును ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ వ్యవసాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని భూమి యజమానులు, కౌలు రైతులు సహా అర్హులైన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంటల బీమాకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సమీప రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని వ్యవసాయ అధికారి విశ్వనాథ్ కోరారు.

# ధవలేశ్వరంలో సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకు ను ప్రారంభించిన ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్

## రాష్ట్రవ్యాప్తంగా ఆరు ప్రధాన క్లస్టర్ల ను వర్చువల్గా ప్రారంభం





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 15:** సాంస్కృతిక, వారసత్వ సంపద అయిన హస్తకళల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రాజమ హేంద్రవరం రూరల్ నియోజకవర్గం పరిధిలోని ధవళేశ్వరం వద్ద అటవీ శాఖ ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకును శాసన మండలి సభ్యులు, స్థానిక శాసన సభ్యులు, అటవీశాఖ ఉన్నతాధికారులతో కలిసి శనివారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు ప్రధాన క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులకు వర్చువల్గా ఆయన శ్రీకారం చుట్టారు.
ఈ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు రాష్ట్రవ్యాప్తంగా 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు ప్రధాన ముడిసరుకు కలప కొరత సమస్య నుంచి విముక్తి కలిగించనున్నాయి. రాజమహేంద్రవరం సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులో ప్రస్తుతం 30 క్యూబిక్ మీటర్ల కలపను కళాకారుల కోసం అందుబాటులో ఉంచారు. వచ్చే ఐదేళ్లకు సరిపడా కలపను అందుబాటులో ఉంచుతామని అటవీ శాఖ అధికారులు తెలియ జేశారు. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, మాధవమాల, శెట్టిగుంట కళాకృతులు, బొబ్బిలి వీణల కళాకారుల కోసం ఆయా ప్రాంతాల్లో వుడ్ బ్యాంకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సతీమణి శ్రీమతి అన్నా కొణిదెల తో కలిసి వుడ్ బ్యాంకులో సిద్ధంగా ఉంచిన కలప, క్లస్టర్ల వారీగా కళాకారులు తయారు చేసిన కళాకృతులను తిలకించారు. పవన్ కళ్యాణ్ చొరవతో ప్రతి బొమ్మపైనా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి, కళాకారుడి వివరాలు, తయారీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్ద కళాకారులతో ముచ్చటించి, బొమ్మల తయారీ విధానాన్ని ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కళాకారుల సమస్యలను తెలుసుకున్నారు.
వుడ్ బ్యాంకులో నిల్వ ఉంచిన కలప దుంగలపై ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి, ఆ దుంగను ఎక్కడి నుంచి సేకరించారు, ఆ చెట్టు వయస్సు, శాస్త్రీయ నామం తదితర వివరాలను అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి
సతీమణి శ్రీమతి అన్నా కొణిదలతో కలిసి కళా ప్రదర్శన తిలకించిన ఉప ముఖ్యమంత్రి పలు కళాకృతులు కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నీటిపారుదల సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, అటవీ, పర్యావరణ శాఖల ముఖ్య కార్యదర్శి ,కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ శ్రీ పి.వి. చలపతిరావు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ శ్రీమతి జ్యోతి, కన్జర్వేటర్ ఎన్. నాగేశ్వరరావు, ఇతర అటవీ శాఖ ఉన్నతా ధికారులు పాల్గొన్నారు.

# త్యాగమూర్తుల స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి

**పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 15**: దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహానుభావులు చేసిన త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సురపాటి ప్రశాంత్ కుమార్ అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తులను ప్రతి భారతీయుడు ఎప్పటికీ స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. శనివారం రంపచోడవరం స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పోలవరం జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మా గాంధీతో పాటు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు.

ప్రతి ఇంటిలో, ప్రతి ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, ఏపీవో జనరల్ డీఎన్‌వీ రమణ, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ దాసరి రత్నాకర్ రావు, డోమా పీడీ రాంప్రసాద్, ఏవో ఎర్రం శెట్టి రాజు, ఈఈ ఐ.శ్రీనివాసరావు, పీహెచ్‌వో నరేంద్ర కుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, డీఈవో త్రిమూర్తులు, ఎమ్మార్వోలు సీహెచ్. బాలాజీ, సరిత, డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ పి.సరిత, డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.చిన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.



# విశిష్ట సేవలకు కోట గ్రామానికి చెందిన ఐదుగురు అధికారులకు అవార్డులు

**ఒకే గ్రామానికి చెందిన ఐదుగురికి జిల్లా స్థాయిలో గుర్తింపు**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 15**: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కోట గ్రామానికి చెందిన ఐదుగురు అధికారులు తమ తమ శాఖల్లో అందించిన విశిష్ట సేవలకు జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రజలకు అందిస్తున్న సేవలు, విధి నిర్వహణలో కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా వారికి అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి, పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఈ అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిలో రంపచోడవరం వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న కె. లక్ష్మణరావు, వై.రామవరం, గుర్తేడు, మారేడుమిల్లి మండలాలకు నీతి ఆయోగ్ పరిధిలో ఏబీఎఫ్‌గా సేవలందిస్తున్న కారుకోడి లవన్ రెడ్డి, పోలవరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి అధికారి, పీఎంయూ బాధ్యతలు నిర్వహిస్తున్న జి. దినేష్ కుమార్, ముసురుమిల్లిలో గ్రామ ఉద్యానవన అధికారిగా పనిచేస్తున్న జి. సౌజన్య, రంపచోడవరం మహిళా పోలీస్, సీవీఏపీ యూనిట్‌లో విధులు నిర్వహిస్తున్న జి. లావణ్య ఉన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ఈ ఐదుగురు అధికారులు ఒకే గ్రామానికి చెందినవారు కావడం విశేషంగా నిలిచింది. విధి నిర్వహణలో ప్రతిభ, అంకితభావం, ప్రజాసేవకు గుర్తింపుగా ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు అధికారులు జిల్లా స్థాయిలో అవార్డులు అందుకోవడం కోట గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న కె. లక్ష్మణరావు, కారుకోడి లవన్ రెడ్డి, జి. దినేష్ కుమార్, జి. సౌజన్య, జి. లావణ్యలకు గ్రామస్థులు, ప్రజలు, వారి సహచరులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరింత అంకితభావంతో ప్రజలకు సేవలందించి ప్రభుత్వ శాఖలకు, కోట గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి ట్రాక్టర్ల పంపిణీ

**ఒక్కో ట్రాక్టర్ విలువ సుమారు రూ.15 లక్షలు: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 15:** పోలవరం జిల్లాలోని మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలను అమలు చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు. మహిళా సంఘాల ద్వారా వ్యవసాయ సేవలను అందిస్తూ ఆదాయాన్ని పెంచుకునేలా ప్రభుత్వం సహకరిస్తోందని తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గంగవరం, వై.రామవరం, రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాల మహిళా సమాఖ్యలకు నాలుగు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు ట్రాక్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సమాఖ్యలకు అందించిన ట్రాక్టర్లను రైతులకు దుక్కులు, దమ్ములు, కుప్పనూర్పులు తదితర వ్యవసాయ పనులకు అద్దెకు ఇచ్చి ఆదాయం పొందవచ్చన్నారు. మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు ఈ ట్రాక్టర్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఒక్కో ట్రాక్టర్‌తో పాటు ట్రక్కు, వ్యవసాయ పరికరాల విలువ కలిపి సుమారు రూ.15 లక్షలు ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నోక్వాల్, ఓఎస్డీ జావలి, ఏఎస్పీ బి. హేమంత్, ఆర్డీఓ కె. స్వాతి, ఎస్‌డీపీఓ ఆశ్రఫ్ అలీ, విద్యాశాఖ ఆర్జేడీ నాగమణి, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ రత్నాకర్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్ మోహన్ రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, పీహెచ్‌వో నరేంద్ర కుమార్, ఐసీడీఎస్ పీడీ కె. ఉమా, పీఏఓ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంగళ గుంట గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**పొడురు మండలం పెన్ పవర్ ఆగష్టు 15:** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం మంగళ గుంట గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఉపాధ్యాయులు మరియు స్కూల్ చైర్మన్ యార్లగడ్డ సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల చేత దేశభక్తి గీతాలు ఆలపించారు.

అనంతరం విద్యార్థులకు గ్రామ సంఘ పెద్దల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ,గ్రామస్తులు:- ఆకుమర్తి మహంకాళి, ముప్పిడి యేసు,ఖండవల్లి మహేష్, ఉందుర్తి భాస్కర్ రావు,సవరపు రవి,సముద్రపూడి శ్రీను కడిమి పెద్దబ్బులు యార్లగడ్డ సురేష్ (స్కూల్ చైర్మన్) పార్టీ నాయకులు,కొడమంచిలి సాగర్, జుత్తిగ పండు, జుత్తిగ వెంకట స్వామి నాగేంద్ర రామ్ మోహనరావు, అంజి,కొండయ్య ముత్యాల రావు, మంగళిగుంట సంఘ కాపరి బ్రదర్ దిగమర్తి శ్యామ్ సుందరం,తదుపరి కూటమినాయకులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 15;** ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు పోరాటాలు ఫలితంగానే మన దేశానికి స్వాతంత్రం లభించిందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన బాధ్యత ఉందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు జీ వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కుంజా రమేష్, బండారు అనిల్ ,పద్దం వెంకటకృష్ణ, మద్దాల రమేష్, దేవుడు శ్రీను, వనమా రాంబాబు, రాయి సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్టేరులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

- మార్టేరు సెంటర్‌లో జాతిపిత మహాత్మా గాంధీకి పితాని నివాళులు..
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.





**పెనుమంట్ర పెన్ పవర్ ఆగష్టు 15:** పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం మార్టేరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలమూరు నుంచి మార్టేరు వరకు కూటమి నాయకులతో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. మార్టేరు సెంటర్‌లో మహాత్మా గాంధీకి నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పితాని తెలిపారు. మన దేశంలో ప్రజా పరిపాలన నెంబర్ వన్ అని చెప్పొచ్చు. టెక్నాలజీ పరంగా అభివృద్ధి పరంగా మనం దేశం ప్రధమంజలో ఉందన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ దేశాల్లో మొదటి స్థానంలో ఉండాలని.. మన దేశ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని దాన్ని ముందుకు నడపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలిని కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**వన మహోత్సవంలో మొక్కలు నాటిన న్యాయమూర్తి**





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 15:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాలని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. మురళి గంగాధరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వుల మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం రంపచోడవరం కోర్టు ప్రాంగణంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ ఎం. మురళి గంగాధరరావు కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 20 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మేరకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటి పెంచడం భావితరాలకు మనం అందించే వెలకట్టలేని బహుమతి అని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అడవులను అభివృద్ధి చేయడంతో పాటు అడవుల నరికివేతను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాలు యువతలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పూనెం రవిమోహన్, స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కోర్టు ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని న్యాయమూర్తి ఎగురవేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎం.వి.ఆర్. ప్రకాష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల సత్యనారాయణ, కార్యదర్శి శివరంజని, కోర్టు సిబ్బంది నాగభూషణం, పైడిరాజు, గౌతమి, భార్గవి, పలువురు న్యాయవాదులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జంట కవులు కందాలం బదరి కృష్ణ కుమార్, రజనీరాణి, దంపతులు రాసిన

- సాగుదాం ముందుకు సాగుదాం.. శ్రావణ మహాలక్ష్మి కదలి రావమ్మ
- అనే పాటలను విడుదల చేసిన ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.



**పెనుమంట్ర పెన్ పవర్ ఆగష్టు 15:**పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం అక్షరం మా ఆయుధం అంటూ కందాళం రజనికృష్ణగా పాఠక లోకానికి, యూట్యూబ్ వీక్షకులకు పరిచితులైన వీరు జంటకవులు, దంపతులు. తణుకు వాస్తవ్యులైన, వీరి నామధేయం కందాళం బదరి కృష్ణ కుమార్, కందాళం రజనిరాణి. కందాళం రజనికృష్ణ విరి కలం పేరు. అక్షరం మా ఆయుధం అంటూ వీరు వ్రాసిన ఎన్నో కవితలు, కథలు, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు వివిధ పత్రికల్లో ప్రచురితమై, పుస్తకాలుగా వెలువడినవి.

మధురమైన వీరి రచనలను, వారే శ్రావ్యమైన స్వరకల్పనతో, పాటలుగా అందమైన దృశ్య రూపకాలుగా చిత్రీకరించి "రజనీ కృష్ణ సాంగ్స్ అండ్ మ్యూజిక్ అనే యూట్యూబ్ ఛానల్" ద్వారా విక్షకులకు అందచేస్తున్నారు. వీరి పాటలను తనికెళ్ల భరణి గారు, డైలాగ్ కింగ్ సాయి కుమార్ గారు, డాక్టర్ గంగాధర శాస్త్రి గారు ఇంకా ఎంతోమంది. ప్రముఖులు విడుదల చేశారు. వీటిలో భక్తి గీతాలు, సాంప్రదాయ గీతాలు, ప్రణయ గీతాలు, జానపద గీతాలు మాత్రమే కాక సామాజిక స్పృహ కలిగించే ఎన్నో పాటలు యూట్యూబ్లో ఉన్నవి. ఈనాడు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆచంట శాసనసభ్యులు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ చేతుల మీదుగా సాగుదాం ముందుకు సాగుదాం. అనే పాటను మరియు శ్రావణ మహాలక్ష్మి కదిలి రావమ్మ అనే రెండు పాటలను విడుదల చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ. ఆధ్వర్యంలో దంపతులైన జంట కవులను పూలమాలలతో సత్కరించి, సాలువా కప్పి అభినందించారు.

## ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 15;** అంబేద్కర్ విగ్రహం ఒక విగ్రహం మాత్రమే కాదు సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటానికి నిలువెత్తు ప్రతీక అని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట రింగ్ రోడ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే మన అందరి బాధ్యత అని అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ విద్య ఐక్యత సమానత్వం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, అంబేద్కర్ యూత్ నాయకులు బూసి పాండురంగ, అల్లాడి రామారావు, జీలుగుమిల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొంతు రామారావు, జీలుగుమిల్లి అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ధారా మనోజ్, బొంతు రామకృష్ణ ,బొంతు రవితేజ, తలారి సతీష్, శిరిశెట్టి రాఘవులు, సిద్దేశి వెంకటేశ్వరరావు, గడ్డం జనార్ధన్, అంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 15;**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఇండియన్ కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు దారా మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.విగ్రహం వద్ద అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని నినాదాలు చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలను దేశం ఎప్పటికీ మరువలేదని నాయకులు పేర్కొన్నారు.సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బొంతు రామారావు, బొంతు రామకృష్ణ కొప్పుల సత్యనారాయణ, సతీష్, రాఘవులు, సిద్ధేశి వెంకటేష్, రాము, రాంబాబు, బుజ్జి, జనార్దన్, జయంత్, రవితేజ, పోసిరావు, లక్ష్మణ్, సందీప్, యేసు, లక్ష్మయ్య తదితరులు హాజరయ్యారు.


## నగరాభివృద్ధి లో ప్రజలు భాగస్వాములు కావాలి

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కమిషనర్ రాహుల్ మీనా
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 15:**స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో మరింత ఉత్తమ సేవలు అందించి నగర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కమిషనర్ రాహుల్ మీనా పిలుపు నిచ్చారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయుల స్ఫూర్తితో దేశ ప్రగతిలో ప్రతి పౌరుడు భాగం కావాలని కమిషనర్ రాహుల్ మీనా పిలుపు నిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నగరపాలక సంస్థ కార్యాలయం లో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తో పాటు కమిషనర్ పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత కార్యాలయ ఆవరణలోని మహాత్మ గాంధీ, డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ సమగ్రత , భద్రత , ప్రగతి కోసం ప్రజలు పునరంకితం కావాలని కోరారు. నగరంలోనూ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధిద్దామని, స్వచ్ఛ రాజమహేంద్రం నిర్మాణంలో భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. పెద్దాపురంలో నిర్మాణంలో ఉన్న వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ పూర్తయియితే నగరం లో కంపోస్ట్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజవల్లి, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జి.వి.ఎస్ . ఎన్.మూర్తి, ఎంహెచ్ఓ ఎ.వినూత్న, మేనేజర్ అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాస రావు, సీఎంఎం రామలక్ష్మి, అకౌంటెంట్ నాగమణి, ఆర్ఎంసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా కోర్టులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





వనమహోత్సవం లో పాల్గొన్న పి డి జె మౌలానా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 15:** జిల్లా కోర్టు ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు, అమరవీరులు చేసిన త్యాగాల ఫలితం గానే దేశ ప్రజలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అనుభవి స్తున్నామన్నారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా ఆధ్వర్యంలో రాజమ హేంద్రవరం జిల్లా కోర్టు ప్రాంగణంలో వనమ హోత్సవం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా జిల్లా కోర్టు ప్రాంగణంతో పాటు న్యాయమూర్తుల నివాస భవనాల వద్ద సుమారు 30కి పైగా మొక్కలను నాటారు. నాటిన మొక్కలను సంరక్షించడం బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు యస్. సుజాత, బి. నిర్మల, జి. షణ్ముఖరావు, యస్. ఉమాసునంద, యెల్. వెంకటేశ్వరరావు, సీనియర్ డివిజన్ సివిల్ జడ్జిలు బి. పద్మ, కె. ప్రకాష్ బాబు, డి.యల్.యస్.ఎ. సెక్రటరీ వై. శ్రీలక్ష్మి, జూనియర్ డివిజన్ సివిల్ జడ్జిలు యెన్. రెడ్డిప్రసన్న, పి. భానుసాయి, పి.వి. నాగ రంజిత్ కుమార్, టి. వీర రాఘవేంద్ర, జానకి చల్లా, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా 80.వ స్వాతంత్ర్యదినోత్సవం



- ఎం.పి.పి.కారంలక్ష్మి,జడ్పీటీసీవాళ్లరంగారెడ్డి
- ప్రభుత్వఅధికారులు,వివిధపార్టీలనాయకులు

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.15** మండలంలోని వివిధగ్రామసచివాలయాల్లోప్రభుత్వ కార్యాలయాల్లోప్రభుత్వఅధికారులుప్రజాప్రతిని ధులు వివిధపార్టీలనాయకులు80 .వ.స్వాతంత్ర్యదినోత్సవం లోభాగంగాశనివారం ఘనంగాజాతీయజం డాను,ఆవి ష్కరణచేశారు. ఈసందర్భంగామం డలజడ్పిటిసి వాళ్లరంగారెడ్డి, మాజీజడ్పిటిసి ,ముత్యాలరామారావు, మాట్లాడుతూఎందరోస్వాతం త్ర్యసమరయోధులు, త్యాగాలుఫలితంమేమ నదేశానికిస్వాతంత్ర్యంవచ్చిం దని,స్వాతంత్ర్యస మరయోధుల, అడుగుజాడలోప్రతి ఒక్కరూ నడవాలని,అన్నారు. ఈకార్యక్రమంలోఎం.పి. పి.కారంలక్ష్మి,మండల జడ్పిటిసి, వాళ్లరంగారెడ్డి,మాజీ జెడ్పిటిసిముత్యాలరా మారావు, ప్రజాప్రతినిధులు,పేసా ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, మండలప్రజాపరిషత్,సిబ్బం ది.పం చాయతీకార్యదర్శులు వివిధపార్టీలనాయకులు సచివాలయంసిబ్బంది .వెలుగుకార్యాలయంసిబ్బంది.వివిధశాఖలప్ర భుత్వఅధికారులు,తదితరులుపాల్గొన్నారు.

## రుడా లో 80వ స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 15:**80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కుని రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో శనివారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి జాతీయ పతాకాన్ని జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందిని రుడా చైర్పర్సన్ మాట్లాడుతూ, దేశ సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన"వికసిత్ భారత్--2047, రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర విజన్--2047 "కార్యక్రమాల లక్ష్యాలను వివరించారు.

రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో రూడా నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, పారదర్శకంగా సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను, కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, చేపట్టిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రుడా కార్యదర్శి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, ప్లానింగ్ ఆఫీసర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 15:**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ జాతీయ జెండాను ఎగురవేసి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి ఎస్పీ మిఠాయిలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసి, తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, దేశ ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాల ఫలితంగా మనకు లభించిన స్వేచ్ఛను, దేశ గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# అడ్డతీగల పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..





**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్టు 15,** మండల కేంద్రమైన అడ్డతీగలలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. గజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా సీఐ గజేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహానీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య ఫలాలను కాపాడుకుంటూ, దేశభక్తితో పాటు విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించారు. అలాగే స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోనూ 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఎన్నో త్యాగాల ఫలితంగా మనకు స్వతంత్రం లభించిందని, ప్రతి ఒక్కరూ దేశభక్తితో మెలగాలని, దేశం కోసం పోరాడాలని ఎంపీపీ పిలుపునిచ్చారు. ఎంపీడీవో ఏవివి కుమార్ మాట్లాడుతూ కులము జాతి అన్న వ్యత్యాసం లేకుండా మనదేశంలో జరుపుకునే పండగ ఏదైనా ఉన్నది అంటే జనవరి 26, ఆగస్టు 15 తేదీలని ప్రతి భారతీయుడు ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారని ఎంపీడీవో అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఇప్పటినుండి పునాది వేసుకోవాలని, విద్యార్థులంతా మంచి చదువులు చదివి రానున్న రోజుల్లో మంచి పదవులను అలంకరించాలని దేశానికి సేవ చేయాలని, తమ కోసం కష్టపడే తల్లిదండ్రులను, విద్య నేర్పే గురువులను గౌరవించాలని, అలానే దేశానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని ఎంపీడీవో విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరావు, ఏపీఓ చిరంజీవి రావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనుప్ విద్యాసంస్థలు అధినేత కరస్పాండెంట్ చీకట్ల. ఆశీర్వాదం జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నతమైన శిఖరాలను అవరోధించాలని, విద్య అన్నది ఎవరు దొంగలించలేని ఆస్తి అని ఆఆస్తిని ప్రతి విద్యార్థి కాపాడుకోవాలని, దేశం మనకేమిచ్చింది అని కాకుండా మనము దేశానికి ఏమి ఇవ్వగలము అన్నది ప్రతి విద్యార్థి ఆలోచించాలని ఆయన అన్నారు. కార్యక్రమ అనంతరం విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం అందుకున్న ఎంపీడీవో



**వై రామవరం, పెన్ పవర్,ఆగస్టు 15 :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ నుండి వై. రామవరం ఎంపీడీవో శనివారం ప్రశంసా పత్రం అందుకున్నారు.

మండలంలో చేసిన సేవలకు గుర్తింపుగా పోలవరం జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్, వై.రామవరం ఎంపీడీవో కే బాపన్న దొరకు ప్రశంసా పత్రం అందించారు. అదేవిధంగా మండలంలో చాలామందికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు ఇచ్చినట్లు తెలిసింది.

## ఎక్సైజ్ శాఖ ఉత్తమ అధికారిణిగా విజయలక్ష్మి



**రంపచోడవరం /చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 15:** చింతూరు ఎక్సైజ్ సీఐ విజయలక్ష్మి ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చేకూరి ఐఏఎస్, డైరెక్టర్ రాహుల్ దేవ్ ఐపీఎస్ చేతుల మీదుగా ఆమె ఈ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. పోలవరం జిల్లా పరిధిలోని చింతూరు డివిజన్‌లో ప్రభుత్వానికి అధిక ఆదాయం సమకూర్చడంతో పాటు అక్రమ సారా, గుడుంబా రవాణా, తయారీ నిర్మూలనలో సమర్థవంతంగా పనిచేసినందుకు విజయలక్ష్మిని ఉత్తమ అధికారిణిగా ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. తన సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందజేయడం పట్ల సీఐ విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు మరింత బాధ్యతతో పనిచేసేందుకు ప్రోత్సాహాన్నిస్తుందని ఆమె తెలిపారు.

## దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం-కలెక్టర్ కీర్తి చేకూరి





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 15:** దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల జీవితాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని, ముఖ్యంగా వారి త్యాగాల గురించి విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం తనకు ఎంతో స్ఫూర్తిని కలిగిస్తోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు.

శనివారం స్థానిక కలెక్టరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషమన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం ఒక గొప్ప ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. మహిళలకు ఓటు హక్కు, సమాన ఆస్తి హక్కు వంటి హక్కులను భారతదేశం కల్పించిన తరువాత అనేక సంవత్సరాలకు యూరప్‌లోని పలు దేశాలు ఆ దిశగా చర్యలు చేపట్టాయని తెలిపారు. 1947లో స్వాతంత్ర్యం పొందిన సమయంలో భారతదేశంలో విభిన్న మతాలు, ప్రాంతాలు, భాషలు ఉండటంతో దేశం ఏకత్వంతో కొనసాగడం సాధ్యమవుతుందా అనే సందేహాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ 80 ఏళ్లలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత బలమైన, అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటిగా ఎదిగిందన్నారు. ఇదే కాలంలో ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో దేశాలు విడిపోయి కొత్త దేశాలు ఏర్పడినప్పటికి, భారతదేశం ఐక్యతను కాపాడుకుంటూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జారీ జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ కె.ఆదిత్య శర్మ, డీఆర్వో ఎస్.భాస్కర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవ వేడుకలకు వర్షం ఆటంకం

**అయినా రెపరెపలాడిన జాతీయ జెండా**



**వై రామవరం, పెన్ పవర్,ఆగస్టు15:** దేశవ్యాప్తంగా అందరూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు శనివారం ఉదయం నుండి కురుస్తున్న వర్షం ఆటంకం కలిగించింది.

అయినా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలలోనూ, పాఠశాలల్లోనూ, స్వర్ణ గ్రామ కార్యాలయాలలోనూ ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సంపాదనలో ప్రాణాలర్పించిన పలువురుని స్మరించుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. కొన్ని పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసిన కొద్దిసేపటికే వర్షం కారణంగా అవనతం చేయడం జరిగింది.

## రాజు గారి తోట స్కూల్లో అత్యంత వైభవంగా స్వతంత్ర దినోత్సవం.



**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 15:**-కొత్తపల్లి రాజుగారి తోట మోడల్ ప్రాథమిక పాఠశాల లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధి ఎస్ఎంసి చైర్మన్ దిండి రాజు పాతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను కొనియాడారు. వారి స్ఫూర్తితో విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. చదువులో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి వైస్ చైర్మన్ వేముల గౌతమి, కో ఆప్టెడ్ మెంబర్లు ముని వెంకటరావు,బయ్యపు మందేశ్వరరావు,ఎస్ఎంసి సభ్యులు,ఎంపిటీసి సభ్యులు, గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో కూటమి నేతలు పాల్గొని విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## గ్లోబల్ అలుమ్నివెల్ఫేర్ ట్రస్ట్ మరియు ఎంప్లాయ్ అసోసియేషన్ (ట్రీ)





**గోకవరం పెన్ పవర్ ఆగష్టు15:**-గ్లోబల్ అలుమ్నివెల్ఫేర్ ట్రస్ట్ మరియు ఎంప్లాయ్ అసోసియేషన్(ట్రీ)ఆధ్వర్యం లో 80వ స్వాతంత్రదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు.

గోకవరంమండలంలోని రంప యర్రంపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు స్థాపించిన స్కూల్ మేట్స్ ట్రస్టు మరియు ఎంప్లాయ్ అసోసియేషన్(ట్రీ)ఆధ్వర్యంలో ఆగస్టు 15 సందర్భంగా 205-26 10వ తరగతిలో మెరిట్ మార్కులు సాధించిన టాప్ 11 వచ్చిన విద్యార్థులకు షీల్డ్స్ మరియు నగదు బహుమతులుగా ప్రధానం, స్పోర్ట్సడ గేమ్స్ వారికి మెడల్స్,మరియు

,ఎగ్జామ్ పేడ్స్ ,ఎంపీపీ స్కూల్లో ఉన్నా విద్యర్డులుకు పెన్ పెన్సిల్,మెడల్స్ పేడ్స్,బహకరించడం

పెంటపల్లి యు పి స్కూల్ క్లాస్ 1తరగతి నుంచి 8వ తరగతి ఫస్ట్ ప్రైజ్ మెడల్స్ గేమ్స్ ఉస్పోర్ట్స్ వారికి ప్రైజ్ లు ఇవ్వడం పూర్వ విద్యార్థులు పాఠశాల కోసం పిక్సిడ్ డిపాజిట్ చేశారు ఆ అమౌంట్ తోవచ్చిన వడ్డీని గత ఏడాది10 వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన11మంది విద్యార్థులు కి.16000 రూపాయలు అందించారు.ట్రస్ట్ సభ్యులు పెదిరెడ్ల రాజు మాస్టారు ఆదర్యంలో సత్యం శ్రీనివాస్ రూ 10,116/-లు,దొడ్డే రాంబాబు రూ.5000/- లు, స్కూల్ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమానికి సురంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాములు

గ్రామ టీడీపీ అధ్యక్షులు సత్యం పెద్దబ్బులు, మండల టీడీపీ ప్రధానకార్యర్శి ,నారా ప్రసాద్, స్కూల్ హెడ్ మాస్టర్ కె.అబ్బులు,పప్పు రాఘవులు,జాజుల అవతారం, స్కూల్ మేట్ ట్రస్టు స్థాపకులు సత్యం శ్రీనివాస్, పాటి అప్పలరాజు,గుల్లింకల నాని, సురపరెడ్డి రామకృష్ణ,పెనుగొండ సత్యానందం, తొట్టా మల్లేశ్వరరావు,బత్తిన రామకృష్ణ,పంతం వీరబాబు, ఉంగరాలు ఆది విష్ణుతదితర గ్రామ పెద్దలు, ఎంప్లాయ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెదిరెడ్ల రాజు మాస్టర్

స్కూల్ మేట్.ట్రస్ట్ ప్రెసిడెంట్ కాకర విష్ణు, వైస్ ప్రెసిడెంట్ చిక్కం రమేష్, ప్రధాన కార్యదర్శి ఉంగరాల రాంబాబు,స్కూల్ టీచర్స్ గ్రామ పెద్దలు స్కూల్ మెట్ ట్రస్ట్ మెంబెర్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలి-డా.కోట్నీస్





**తాళ్లపూడి, పెన్ పవర్, ఆగస్టు 15:**ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట్నీస్ అన్నారు.
మండలంలోని తాళ్లపూడి గ్రామంలో ఉన్న మాంటిస్సోరీ హైస్కూల్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కోట్నీస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగర వేసి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఈ వయసు నుంచే మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని తెలిపారు.
విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల కరెస్పాండెంట్ వి.వి.అనీష్ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు.

## మానవత్వం చాటిన ఆర్యన్ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ మూగ జీవానికి ప్రాణదానం

- పది రోజులుగా గోడ మధ్యలో చిక్కుకుని ఉన్న ఆవుకు విముక్తి






**గోకవరం పెన్ పవర్ ఆగస్టు 15:**మానవత్వం అంటే కేవలం మనుషులకు సహాయం చేయడం మాత్రమే కాదని, మూగజీవుల పట్ల కూడా బాధ్యత,దయ,కరుణ చూపించడమే నని నిరూపించారు ఆర్యన్ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ అధినేతలు కర్రి సురారెడ్డి, ఇనకోటి బాపన్నదొర, మామిడిఅయ్యప్ప,తామర్ల రాంబాబు లు. స్థానిక బీసీ కమ్యూనిటీ హాల్ వద్ద గోడ మధ్యలో సుమారు పది రోజులుగా చిక్కుకుని,కదల్లేక తీవ్ర అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆవును వారు రక్షించారు.గోకవరంలోని బీసీ కమ్యూనిటీ హాల్ వద్ద గోడకు, నిర్మాణ భాగాలకు మధ్యలో ఆవు ఇరుక్కుపోయిన విషయం కొంతకాలం తర్వాత వారి దృష్టికి వచ్చింది. అప్పటికే సుమారు పది రోజుల పాటు అక్కడే చిక్కుకుపోవడంతో తీవ్రంగా నీరసించి పోయింది.ఆహారం,నీరు అందకపోవడంతో శరీరమంతా గాయాలు,పుళ్లు ఏర్పడి, వాటికి పురుగులు పట్టి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. కదలడానికి కూడా శక్తిలేకుండా ప్రాణాలతో పోరాడుతున్న ఆ మూగజీవిని చూసిన వారు వెంటనే స్పందించారు.సమస్య తీవ్రతను గుర్తించిన ఆలస్యం చేయకుండా జేసీబీని అక్కడికి రప్పించారు. గోడకు మరింత నష్టం కలగకుండా, అదే సమయంలో ఆవుకు ఎలాంటి ప్రమాదం జరగకుండా అత్యంత జాగ్రత్తగా సహాయక చర్యలు చేపట్టారు. ఆవును బయటకు తీసే ప్రక్రియ అంత సులభంగా సాగకపోయినా, ఎంతో ఓపికతో, అతి కష్టం మీద గోడను తొలగించి చివరకు ఆవును సురక్షితంగా బయటకు తీసిరక్షించారు అనంతరం తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఆవుకు వైద్య సహాయం అవసరాన్ని గుర్తించి స్థానిక పశువుల ఆసుపత్రికి తరలించారు. అక్కడ పశువైద్యుడితో స్వయంగా మాట్లాడి ఆవు పరిస్థితిని వివరించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్యులు చికిత్స ప్రారంభించే వరకు దగ్గరుండి అవసరమైన సహాయాన్ని అందిస్తూ, ఆవు పరిస్థితిని పర్యవేక్షించారు.తీవ్ర గాయాలు, పుళ్లు, పురుగుల సమస్యతో బాధపడుతున్న ఆవుకు వైద్యులు చికిత్స అందించగా, అనంతరం ఆవు యజమానిని గుర్తించి వారికి అప్పగించారు. తమ వంతు బాధ్యతగా మూగజీవి ప్రాణాలను కాపాడేందుకు ఆర్యన్ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ ప్రతినిధులు చూపిన చొరవ స్థానికంగా పలువురి ప్రశంసలను అందుకుంది.
సాధారణంగా ఇటువంటి ఘటనలను చూసి వెళ్లిపోవడం కాకుండా, ఒక మూగజీవి ప్రాణాలను కాపాడేందుకు సమయం, శ్రమ, వనరులను వెచ్చించి జేసీబీని రప్పించడం, స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షించడం, అనంతరం పశువుల ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించడం వంటి చర్యలు ఎంతో అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

## డాక్టర్ మహేష్ రెడ్డికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం..



**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్టు15:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రజలకు విశిష్ట వైద్య సేవలు అందిస్తున్న అడ్డతీగల వైద్యాధికారి డాక్టర్ మహేష్ రెడ్డి కి పోలవరం జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం శనివారం అందజేశారు.
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, అత్యవసర సమయాల్లో సమర్థవంతమైన వైద్య సేవలను అందుబాటులో ఉంచడం, ఆసుపత్రి సేవల నాణ్యతను మెరుగుపరచడం, సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో చేసిన కృషిని గుర్తిస్తూ అందిస్తున్న ఈ ప్రశంసా పత్రం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేస్తూ, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఆకాంక్షించారు.
ప్రశంసా పత్రం అందుకున్న వైద్యాధికారి డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ, ఈ గుర్తింపు మరింత బాధ్యతతో ప్రజలకు సేవ చేయడానికి స్ఫూర్తినిస్తుంది అన్నారు. అడ్డతీగల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తాను అని డాక్టర్ మహేష్ రెడ్డి తెలిపారు.
80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లభించిన ఈ గౌరవం సిహెచ్ సి అడ్డతీగల వైద్య సిబ్బందికి కూడా ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు. తనకు ఈ గుర్తింపు లభించడానికి అహర్నిశలు పనిచేస్తున్న తన సిబ్బందికి డాక్టర్ మహేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతిభ విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం





**కొవ్వూరు, పెన్ పవర్, ఆగస్ట్ 15:**
ధర్మవరం గ్రామంలోని స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. క్రమశిక్షణ, నాణ్యమైన విద్య, నైతిక విలువలు, విద్యార్థుల సమగ్ర వికాసానికి చిరునామాగా నిలిచిన స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఈ వేడుకలు విశేషంగా జరిగాయి. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముళ్ళపూడి భాస్కరరావు, ముళ్ళపూడి వెంకటరాజు, ఉప్పులూరి వెంకయ్య, నేరేడుమిల్లి నాగు, పేరిచర్ల సూర్యనారాయణ ఆధ్వర్యంలో స్కూల్ కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు, ప్రిన్సిపల్ పద్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామకృష్ణ రాజు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు విద్యలోనే కాకుండా మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గత విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను దుశ్శాలువాలతో సత్కరించగా, యూకేజీ నుంచి 9వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫీజు రాయితీలు ప్రకటించి, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.
చివరిగా అతిథులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ముగించారు.

## గోకవరం మండలం లోని ప్రతి చోట రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.



**గోకవరం పెన్ పవర్ ఆగస్టు 15:-** 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గోకవరం మండలంలోని పలు గ్రామాలలో వివిధ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ సంస్థలు కార్మిక కర్షక సంస్థలు పలు అసోసియేషన్ కార్యాలయాలు వద్ద వారి వారి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి దీనితో మువ్వన్నెల జెండా గోకవరం మండలం అంతా రెపరెపలాడుతూ ఎగిరింది. గోకవరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎం గోవిందా ఆధ్వర్యంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మండల పరిషత్ అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి జాతీయ జెండా ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ రామకృష్ణ జాతీయ జెండా ఎగరవేశారు. శ్రీ శక్తి భవనం వద్ద ఏపిఎం జయంతి రాజు జాతీయ జెండా ఎగరవేశారు. ఇందుకూరుపేట అటవీ శాఖ రేంజ్ కార్యాలయం వద్ద రేంజ్ ఆఫీసర్ కొండలరావు జాతీయ జెండా ఎగరవేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి ఎం గోవిందు జాతీయ జెండా ఎగరవేశారు. గోకవరం పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై పవన్ కుమార్ జాతీయ జెండా ఎగరవేశారు. ఏపీఎస్ఆర్టీసీ డిపో ఆవరణలో డిపో మేనేజర్ సుచరిత మార్గరెట్ జాతీయ జెండా ఎగరవేశారు. ప్రెస్ క్లబ్ హోదా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఇన్చార్జి అధ్యక్షులు పి దుర్గ బాబు జాతీయ జెండా ఎగరవేశారు. ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ వద్ద అసిస్టెంట్ ఇంజనీర్ సుబ్రమణ్యం జాతీయ జెండా ఎగరవేశారు. కొత్తపల్లిలోని పాలికి వారి తోట స్కూల్ వద్ద పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు దిండి రాజు జాతీయ జెండా ఎగరవేశారు. రంప ఎర్రంపాలెం హై స్కూల్ వద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం అబ్బులు జాతీయ జెండా ఎగరవేశారు. గోకవరం జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బీర రత్నాజీ జాతీయ జెండా ఆవిష్కరించారు. పంటికొండ హై స్కూల్ వద్ద తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నాగం వెంకటపతి జాతీయ జెండా ఎగరవేశారు. డ్రైవర్స్ కాలనీ ఎంపీపీ స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నక్క రామరాజు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగింది. జాతీయ జెండాను ఎగరవేసిన తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రామరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో కొందరు మాదకద్రవ్యాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపైనే దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపించే మార్గంలో నడిచి దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు దోసపాటి చిన సుబ్బారావు, దోసపాటి సుబ్బారావు, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు పాలాడి శ్రీనివాసరావు, ఎం. చిట్టిబాబు, పడాల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**పెన్ పవర్ తాడేపల్లిగూడెం మహాలక్ష్మీనగర్ ఆగష్టు 15** ఆదిత్య స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల బాలబాలికలు దేశభక్తి గీతాలు, దేశనాయకుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి శ్రీమతి కె. శశికళ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి స్వాతంత్ర్య దినోత్సవ మహోన్నతతను గుర్తించి దేశనాయకుల త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి శ్రీ అబ్దుల్ కలాం చెప్పిన 'కలలు కనండి – – వాటిని సాకారం చేసుకోండి' అనే నినాదాన్ని విద్యార్థులు తమ లక్ష్యసాధనలో అనుసరించాలని అన్నారు.
స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. రామప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడమే కాక, మన సామాజిక బాధ్యతలను నిర్వర్తిస్తూ జాతీయ సమైక్యతకు పాటుపడాలని సూచించారు.
ఎర్రకోట వేడుకల్లో వందేమాతరం గీతాలాపనతో 80వ స్వాతంత్ర్య దినోత్సవం ప్రత్యేకతను చాటిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ యన్. శేఖర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీమతి యన్. శృతిరెడ్డి, ఆదిత్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. శ్రీనివాసరెడ్డి, సీనియర్ ప్రిన్సిపాల్ ఆర్. రామప్రసాద్ అభినందించారు

## మంత్రి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఎస్ బి శ్రీనివాస్ అభినందనలు.






**గోకవరం పెన్ పవర్ ఆగస్టు 15:-** వృత్తి పట్ల నిబద్ధతతో క్రమశిక్షణగా నిరంతరం తన సేవలను వినియోగిస్తున్న గోకవరం పోలీస్ డిపార్ట్మెంట్ కి సంబంధించి స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కు ఉత్తమ సేవా పురస్కారం వరించింది. 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు సంబంధించి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి ఐఏఎస్ జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఐపీఎస్ లు ఆధ్వర్యంలో ఈ పురస్కారం అందుకున్న ఎస్ బి శ్రీనివాస్ ను గోకవరంలోని పలువురు ప్రశంసించారు. గతంలోనూ ఎస్ బి శ్రీనివాస్ ఇదే పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఎస్ బి శ్రీనివాస్ తన విధి పట్ల చూపుతున్న చొరవకు పలువురు రాజకీయ నాయకులు పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పలు సామాజిక వేత్తలు విద్యా ఉద్యోగ కర్షక కార్మిక సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

# ఏపీ నిట్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం








**తాడేపల్లిగూడెం,పెన్ పవర్. ఆగస్టు 15.** స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి సూచించారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.రమణారావు ఆధ్వర్యంలో ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ రవికిరణ్ శాస్త్రి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలను ఎదిరించి ప్రాణత్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో యువత నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశ ప్రగతి రథసారథులు విద్యార్థులేనని, వినూత్న ఆలోచనలు చేస్తూ కొత్త కొత్త ప్రాజెక్టులు, పరిశోధనలు చేపట్టాలని చెప్పారు. ఈ విద్యాలయం ఓ అవకాశాల గని అని, అందులోని విజ్ఞానాన్ని తవ్వి తీసుకున్న వారి జీవితం బంగారుమయం అవుతుందని తెలియజేశారు. స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డీన్ రవి కిరణ్ శాస్త్రి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు, అసోసియేట్ డీన్ డాక్టర్ శీనివాసన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన యోగాసనాలు, నృత్యాలు చూపరులను ఎంతగానో అలరించాయి. ముందుగా రవి కిరణ్ శాస్త్రి జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ రాజేశ్వర రెడ్డి, ఆచార్యులు డాక్టర్ పెద్దపాటి శంకర్, డాక్టర్ తేజావతు రమేష్, డాక్టర్ నగేష్ బట్టు, డాక్టర్ కూర్మయ్య, డాక్టర్ నరసింహారావు, డాక్టర్ భరణీ దరన్, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



- స్వర్ణాంధ్ర విజన్--2047 లక్ష్య సాధనలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం
- కలెక్టర్ దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 15:** నూతనంగా ఏర్పాటైన పోలవరం జిల్లాలో తొలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కె. దినేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందించారు.

కార్యక్రమానికి రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి, శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి ,జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, చింతూరు సబ్ కలెక్టర్ శుభం నొక్వల్, ఓఎస్డీ జావళి, ఏఎస్పీ హేమంత్, ఆర్డీవో కె. స్వాతి, వివిధ కార్పొరేషన్ల చైర్‌పర్సన్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, ఆదివాసీ పెద్దలు, జిల్లా అధికారులు పాల్గొని స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం

కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల ప్రజల ఆకాంక్షల మేరకు రంపచోడవరం, చింతూరు డివిజన్లను కలిపి పోలవరం జిల్లాగా ఏర్పాటు చేసిన అనంతరం జరుగుతున్న తొలి స్వాతంత్ర్య దినోత్సవం చారిత్రాత్మక ఘట్టమన్నారు. బ్రిటిష్ దమన పాలనకు వ్యతిరేకంగా మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో గాము గంటందొర, గాము మల్లుదొర, అగ్గిరాజు, కంకిపాటి ఎండుపడాలు, గొకిరి ఎర్రేసు, వీరయ్య దొర, మామిడి చిన్నయ్య, గబాలం, సింగడు తదితర గిరిజన యోధులు చేసిన పోరాటాలు చిరస్మరణీయమన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో 'వికసిత్ భారత్--స్వర్ణాంధ్ర విజన్ఏ2047' లక్ష్య సాధనకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. గిరిజన సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

### రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

జిల్లాలో 40,358 మంది రైతులకు రైతు భరోసా--పీఎం కిసాన్ కింద రూ.28.16 కోట్ల ఆర్థిక సాయం అందించామని కలెక్టర్ తెలిపారు. 122 రైతు సేవా కేంద్రాల ద్వారా 5,564 మంది రైతులకు ఎరువులు పంపిణీ చేయడంతో పాటు ఖరీఫ్ సీజన్‌లో 30,288 మంది రైతులకు 10,853 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు.ఉద్యాన పంటల విస్తరణలో భాగంగా జీడిమామిడి, సీతాఫలం, రబ్బరు, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని, 300 మంది రైతులకు 90 శాతం రాయితీతో పవర్ స్ప్రేయర్లు అందించామని తెలిపారు. 180 మంది గిరిజన రైతులకు 360 పాడి పశువులు పంపిణీ చేసి, 18 డెయిరీ షెడ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు.

### విద్య, వైద్య రంగాల్లో కీలక చర్యలు

వైద్య సేవలను మారుమూల ప్రాంతాలకు విస్తరించేందుకు 20 అంబులెన్సులు, 12--108 వాహనాలు, 102--104 మొబైల్ వైద్య సేవలు, 10 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు, 27 ఫీడర్ అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రంపచోడవరంలో బ్లడ్ డిజార్డర్స్ డే కేర్ సెంటర్, పీఎం--జన్మన్ కింద 12 మొబైల్ మెడికల్ యూనిట్లు మంజూరయ్యాయని చెప్పారు.మెగా డీఎస్సీ--2025 ద్వారా 382 మంది ఉపాధ్యాయులను నియమించామని, 'తల్లికి వందనం' పథకం కింద 53,474 మంది లబ్ధిదారులకు రూ.69.52 కోట్లు జమ చేశామని తెలిపారు. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' ద్వారా 819 పాఠశాలల్లో 30,402 మంది విద్యార్థులకు భోజనం అందిస్తున్నామన్నారు. 24,587 మంది గిరిజన రైతులకు 82,646 ఎకరాలకు అటవీ హక్కు పత్రాలు అందించామని, 'బాల సంజీవిని' ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు.



### గృహాలు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాల విస్తరణ

జిల్లాలో 68,434 కుటుంబాలకు తాగునీటి సౌకర్యం కల్పించామని, మిగిలిన ప్రాంతాల్లో 184 పనులు పురోగతిలో ఉండగా, 588 పనులు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. పీఎంఏవై--గ్రామీణ్ కింద 1,327 ఇళ్లు, పీఎం--జన్మన్ కింద 2,257 ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. పీఎం--జన్మన్, పీఎంజేయూజీఏ కింద 7,900కు పైగా ఇళ్లకు విద్యుద్దీకరణ పూర్తయిందని, జగజీవన్ జ్యోతి పథకం ద్వారా 59,594 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు.

### మౌలిక వసతులు, ఉపాధికి ఊతం

ఏఐఐబీ కింద రూ.70.65 కోట్లతో 40 పనులు, పీఎం--జన్మన్ కింద రూ.137.90 కోట్లతో 52 రహదారుల పనులు చేపట్టామని, ఆర్‌సీపీఎల్‌డబ్ల్యూఈఏ కింద రహదారులు, వంతెనల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా 31.57 లక్షల పనిదినాలు కల్పించి రూ.89.53 కోట్లను వేతనాల రూపంలో, రూ.18.13 కోట్లను మెటీరియల్ రూపంలో ఖర్చు చేశామని పేర్కొన్నారు.

### మహిళా సాధికారతకు ప్రోత్సాహం

ఎన్టీఆర్ భరోసా ద్వారా 46,624 మంది పింఛనుదారులకు నెలకు రూ.19.56 కోట్ల సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60.15 కోట్లు, స్త్రీనిధి ద్వారా రూ.28.01 కోట్ల రుణాలు మంజూరు చేశామని చెప్పారు.అరణ్య శ్రీ, వెదురు పరిశ్రమ ద్వారా 10 వేల మంది గిరిజన మహిళల భాగస్వామ్యంతో 6 లక్షల వెదురు మొక్కల సాగు చేపట్టామని, మారేడుమిల్లి మండలం దేవరపల్లి వద్ద ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేశామని తెలిపారు. వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా గిరిజన ఉత్పత్తుల విలువ ఆధారిత ప్రాసెసింగ్‌కు ప్రోత్సాహం అందిస్తున్నామని వివరించారు.

### పోలవరం ఆర్‌అండ్‌ఆర్ పనులు

చింతూరు డివిజన్‌లో ఫేజ్--1ఏ కింద ఆరు కాలనీల్లో 1,162 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి 2,260 కుటుంబాలకు రూ.161.43 కోట్లు చెల్లించామని తెలిపారు. రంపచోడవరం డివిజన్‌లో 20 కాలనీల్లో 3,537 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి 5,564 కుటుంబాలకు రూ.339.45 కోట్ల ఆర్‌అండ్‌ఆర్ పరిహారం అందించామని, 539 మంది నిర్వాసితులకు 1,102 ఎకరాల భూమిని కేటాయించామని పేర్కొన్నారు.ఎక్సైజ్ శాఖ ద్వారా 2025--26లో రూ.148 కోట్ల ఆదాయం సమకూరిందని, అక్రమ మద్యంపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పీ4--జీరో పావర్టీ కార్యక్రమం ద్వారా జిల్లాలో గుర్తించిన 40,303 పేద కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు 2,910 మంది మార్గదర్శులను అనుసంధానించామని వెల్లడించారు.

### ఆకట్టుకున్న పోలీసు, ఎన్‌సీసీ కవాతు, సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పోలీసు, ఎన్‌సీసీ కవాతు ప్రదర్శనలు, డాగ్ షో, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీసు, ఎన్‌సీసీ క్యాడెట్లు క్రమశిక్షణతో కవాతు నిర్వహించారు. పోలీసు జాగిలాల విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

ఏజీహెచ్‌ఎస్ రంపచోడవరం విద్యార్థుల పోల్ మల్కంబ్ విన్యాసాలు, ఏహెచ్‌ఎస్ గంగవరం విద్యార్థుల రోప్ స్కిప్పింగ్, ఏహెచ్‌ఎస్ రంపచోడవరం బాలుర సందేశాత్మక నాటికతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.



### శకటాలు, స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణ

వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన కూడా విశేషంగా ఆకట్టుకుంది. గిరిజన సంక్షేమం, విద్య, ఉద్యానవనం, వైద్యం, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, స్వచ్ఛత, ఐటీడీఏ చింతూరు, అగ్నిమాపక శాఖల శకటాలు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాయి.

వ్యవసాయం, డ్వామా, మహిళా అభివృద్ధి--శిశు సంక్షేమం, జిసిసి, డిఆర్డిఏ ,అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో గిరిజన, మహిళా సంఘాల ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి, జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ శుభం నొక్వల్, ఇతర అధికారులు స్టాల్స్‌ను పరిశీలించారు.

### శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో విజేతలు

శకటాల ప్రదర్శనలో హార్టికల్చర్ శాఖ ప్రథమ స్థానం, వైద్య ఆరోగ్య శాఖ ద్వితీయ స్థానం, విద్యాశాఖ తృతీయ స్థానం సాధించాయి.

సాంస్కృతిక ప్రదర్శనల్లో పోల్ మల్కంబ్‌లో ఏజీహెచ్‌ఎస్ రంపచోడవరం విద్యార్థులు ప్రథమ స్థానం, రోప్ స్కిప్పింగ్‌లో ఏహెచ్‌ఎస్ గంగవరం విద్యార్థులు ద్వితీయ స్థానం, పోల్ మల్కంబ్/నాటికలో ఏహెచ్‌ఎస్ రంపచోడవరం విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు.విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

### విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాలు

విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, పోలీసు బలగాలు, పీ4 మార్గదర్శులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కుల పరిరక్షణతో పాటు పెసా చట్టం అమలుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

పోలవరం జిల్లా లో ఉత్తమ సేవలకు అవార్డులు అందుకున్న ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు: ఎస్. ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ శుభమ్ నోఖ్వాల్, ఓఎస్డీ జవాలి అల్ఫోన్స్, ఏఎస్పీ బి. హేమంత్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు కె. స్వాతి, జి. బాలకృష్ణరెడ్డి, కె. నాగమల్లేశ్వరరావు, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అష్రఫ్ అలీ, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్.ఎ. షరీఫ్, డీఎం గోకవరం ఆర్టీసీ డిపో టి.హెచ్.కె.ఎస్. మార్గరెట్, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.కె. దిల్షాద్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పి. సరిత, జిల్లా ఉద్యానవన అధికారి ఎ. దేవానంద్, జిల్లా రవాణా అధికారి ఆర్. రాజేష్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ ఐ. శ్రీనివాసరావు, జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి టి.వి. సుబ్బారావు, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ ఎన్.ఎస్. రాజు, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి. రత్నాకర్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం. లక్ష్మణాచార్యులు, సీపీఓ ఎల్.బి. వెంకటరావు,





డీడబ్ల్యూసీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఈఓ కె. ఉమ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.జె.వి. రామోహన్, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యసేవల విభాగం డాక్టర్ పి. ప్రియాంక, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కె. శంభశివరావు, ఆర్జేడీ విద్య ఎస్ఎస్‌సి జి. నాగమణి, ఆర్‌అండ్‌బీ డివిజనల్ ఇంజనీర్ ఎన్.వి.కె. దుర్గా భవాని తదితరులు అవార్డులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ మెంబెర్ గొర్లె సునీత, మైనార్టీ డైరెక్టర్ షేక్ సుభాని, జిల్లా కలెక్టర్ వారి కుటుంబ సభ్యులు,ఓ ఎస్ డి జావలి,ఏ ఎస్ పి బి హేమంత్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.స్వాతి, ఎస్ డి పి ఓ అశ్రఫ్ అలీ, ఎస్ డి సి లు బాలకృష్ణ, నాగమల్లేశ్వరరావు, ఈశ్వరమ్మ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి. సరిత, ఐసిడిఎస్ పి డి కె. ఉమా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, పీహెచ్ఓ నరేంద్ర కుమార్,డి ఆర్ డి ఎ పిడి డాక్టర్ దాసరి రత్నాకర్ రావు, జిల్లా ట్రెజరీ అధికారి కుమార్,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి రాజేష్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్లు రుక్మాండయ్య,షేక్ అహ్మద్ షరీఫ్, డి డి ఓ వెంకటనారాయణ, సిపిఓ వెంకట్రావు, స్వామి, తేజస్విని, ఏపీవోలు డివిన్వి రమణ, రామ తులసి,తాసిల్దార్లు సిహెచ్ బాలాజీ,కే సత్యనారాయణ, అమ్మాజీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, అచ్యుతరావు, డి ఎం ఓ భాస్కర్, డీఎం సివిల్ సప్లై రాజేశ్వరి,డీఈవోలు జి. శ్రీరామ్ మూర్తి,వై. మల్లేశ్వరరావు, జిల్లా మత్స్యశాఖ దిల్షాద్, డి సి హెచ్ ఎస్ సాంబశివరావు, ఎంపీడీవోలు, ప్రసాద్, యాదగిరి ఈశ్వరరావు, బాపన్న దొర,మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నంబాబు రమేష్, స్థానిక నాయకులు అడబాల బాపిరాజు, వై. నిరంజని దేవి,పి శ్రీనివాసరావు, కే. రాజ్ కుమార్ రెడ్డి, బుద్ధ వెంకన్న బాబు, పి.అనంత మోహన్, జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి త్రిమూర్తులు,డోమా పిడి రాంప్రసాద్ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది,వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కూనవరంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- విక్టోరియా మాంటి స్టోరీ విద్యార్థుల ర్యాలీ,ప్రదర్శనలు హైలెట్ గా నిలిచాయి





**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు15.** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కూనవరం మండలంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రతి పల్లె, వాడవాడలో దేశభక్తి వెల్లివిరిసింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాతశాలలు,జూనియర్ కళాశాల, గ్రంథాలయం,ప్రైవేట్ విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఎగిరింది.ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పాయం రంగమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ధర్మేందర్ జెండా ఎగురవేసి మాట్లాడారు. స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని,వారి త్యాగాలను గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.విక్టోరియా మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు టేకులబోరు నుండి కూనవరం వరకు చేతిలో జాతీయ జెండాలు పట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద వారి ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆశీర్వాదం,డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథం,వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ కిడ్స్ గ్లోబల్ స్కూల్లో ఆకట్టుకున్న క్వాంటం యుఫోరియా వైజ్ఞానిక ప్రదర్శన





**రాజమహేంద్రవరం పెన్ పవర్ ఆగస్టు 15:** స్థానిక కవల గొయ్యి గ్రామంలో ఉన్న ఫ్యూచర్ కిడ్స్ స్కూల్లో శనివారం క్వాంటం యుపోరియా వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రదర్శనను ప్రముఖ ఐఐటి మాజీ ప్రొఫెసర్ రామానుజలు ప్రారంభించారు. ఈ ప్రదర్శన లో ప్రపంచ అత్యధూనిక క్వాంటం కంప్యూటర్ సైన్స్ ఉపయోగాలు, గాలి, నీరు భూమి సహజ వనరులు, పర్యావరణ పరిరక్షణ , అంతరిక్ష ప్రయోగాలు, ఇంగ్లీష్ భాష అభివృద్ధి, సామాన్యులకు, రైతాంగానికి ఉపయోగపడే స్థానిక సైన్స్ ప్రయోగాలు, వాటి పని విధానాన్ని వివరించిన విద్యార్థుల ప్రతిభను ప్రజలను, పిల్లలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూలు చైర్మన్ ఏలేటి రవిబాబు మాట్లాడుతూ, సైన్స్ ప్రదర్శనకు విశేషమైన స్పందన లభించిందని పిల్లల్లో నెలకొన్న పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభ ను వెలికితీయల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదేనని అన్నారు. తొలుత స్కూల్ ఆవరణలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్కూలు నిర్వాహకులు వై విజయ మహస్వి , శేష గిరిధర్ హర్షిని, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ నగర కార్యాలయం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 15:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ నగర కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిటీ ఎమ్మెల్యే శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు కూటమి నాయకులతో కలిసి పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులకు త్యాగాలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసి పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామన్నారు.యువత దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్య, నైపుణ్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ విభాగాల నాయకులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం దేశభక్తి నినాదాలు చేస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## బిఎస్ఎన్ఎల్ టాంగో యాప్ తో ఉచితంగా ఛానల్స్, వెబ్ సిరీస్ సేవలు



ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు వెల్లడి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవ సంర్భంగా భారత్ సంచార నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) ఆఫర్లు ప్రకటించిందని ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు చెప్పారు. ఫ్రీడమ్ ప్లాన్ కింద ఒక్క రూపా యితో 'బిఎస్ఎన్ఎల్ సిమ్తో , 24రోజుల వాలిడిటీతో రోజుకి 100 ఎస్ ఎం ఎస్ లు, 1జిబి డేటా, అపరిమిత కాల్స్ పొందవచ్చని అయన చెప్పారు. ఈ ఆఫర్ సెప్టెంబర్ 12వరకు ఉంటుదన్నారు. స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద సంచార భవన్ లోని కాన్ఫరెన్స్ హాలులో మీడియా సమావేశంలో పలివెల రాజు మాట్లా డుతూ రూ 2399 ప్లాన్ కు 365రోజుల వాలిడిటీ ఇస్తుండగా, అదనంగా 47 రోజుల పెంచామని 412 రోజుల వాలిడిటీ ఇస్తున్నామని చెప్పారు. బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు టాంగో యాప్ ద్వారా అన్ని లైవ్ ఛానల్స్, మ్యూజిక్, కంటెంట్ సేవలు , వెబ్ సిరీస్ ఉచితంగా అందిస్తున్నట్లు పలివెల రాజు చెప్పారు. ఫైబర్ ప్లాన్స్ అఫర్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ 499 ప్లాన్ లో రూ 100 తగ్గింపుతో అందిస్తు న్నామని, ఇనిస్టిలేషన్ మోడెమ్ ఉచితంగా ఇస్తున్నామని, అక్టోబర్ 30వ తేదీ వరకు ఈ ఆఫర్ ఉంటుందన్నారు. భారత్ ఫైబర్ సూపర్ ప్లస్ ఓటిటి ప్లాన్ ఆరుమాసాలకు రూ 1199 ఉండగా ఇప్పుడు రూ 1111లకు అందిస్తు న్నట్లు, ఈ ఆఫర్ సెప్టెంబరు 30వరకు ఉంటుందని ఆయన చెప్పారు.

అదనపు టవర్స్ ఏర్పాటు ...

టవర్ల సంఖ్యను 400నుంచి 828కి పెంచామని పలివెల రాజు చెబుతూ, వీటిని 900కి పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, పోలవరం జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల్లోనూ 1665 గ్రామాలకు గాను 1500గ్రామాలకు సేవలు అందుతున్నాయని, మిగిలిన ప్రాంతాలకు కూడా విస్తరిస్తామని తెలిపారు. ఎక్కడ ఉన్నా సిగ్నల్ లభించే విధంగా శాటిలైట్ ఫోన్లు అందిస్తున్నామని రూ ఒక లక్షా 40వేల విలువ చేసే ఈ శాటిలైట్ ఫోన్ ద్వారా విస్తృత ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈ సమా వేశంలో డిజిఎం లు వై శైలజ (నెట్ వర్క్ ఆపరేషన్స్) సత్యనారాయణ (ఐ ఎఫ్ ఏ), ఏజీఎం లు బి. ఉదయ కుమార్, వి. శారదా దేవి, భమిడి శ్రీనివాస్, టి జయశ్రీ, శ్రీధర్, ఎస్ డి ఈ మార్కెటింగ్ నాగార్జున, విజయ వర్ధన్, పిఆర్ఓ బిఎస్ఎన్ఎల్ వాసు, పీఎస్ లు శాస్త్రి, సాయిరాజ్, తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం



ఎంపీతో కలిసి తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్' వాహనాలు ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఆగస్టు 15:** ఏ తల్లీ ప్రసవానికి ముందు, ప్రసవం తర్వాత ఇబ్బం దులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అధునాతన "తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్" వాహనాలను ప్రవేశపెట్టిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం స్థానిక గవర్నమెంట్ ఆస్పత్రి ప్రాంగణంలో తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలను ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో కలిసి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించడం, మాతా, శిశు మరణాల రేటును గణనీయంగా తగ్గించడమే 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' సాధనలో ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రసవానంతరం బాలింతలను సురక్షితంగా ఇంటికి చేర్చడంతో పాటు, ప్రసవానికి ముందు చెకప్‌లు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు, తీవ్ర రక్తహీనతతో ఐరన్/సుక్రోజ్ ఇంజెక్షన్లు అవసరమైన గర్భిణులను ఆస్పత్రికి తీసుకురావడానికి ఈ వాహనాలు ఉపయోగపడతాయని వివరించారు. ఇవి ఏసీ వాహనాలని, ప్రయాణికుల భద్రత కోసం 6 ఎయిర్ బ్యాగ్‌లు, జీపీఎస్ ట్రాకింగ్, ఎస్ ఓ ఎస్ బటన్, 102 కాల్ సెంటర్ సదుపాయాలతో రూపొందాయని తెలిపారు. గర్భిణులు బాలింతలు 102 సంఖ్యకు కాల్ చేసి ఉచితంగా ఈ సేవలను పొందవచ్చని పేర్కొన్నారు. ఏఎన్ఎం లు, పిహెచ్‌సి సిబ్బంది సమన్వయంతో గర్భిణులను ఆసుపత్రికి తీసుకువచ్చి, క్షేమంగా తిరిగి ఇంటికి చేరుస్తారని వెల్లడించారు.

## హుకుంపేట డి.బ్లాక్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 15:**ఎందరో త్యాగమూర్తుల ఫలితమే దేశానికి స్వాతంత్ర్య దినోత్సవమని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరిం చుకుని హుకుంపేట పంచాయతీ, డి.బ్లాక్ నందు జెండా వందన కార్యక్ర మంలో ఎమ్మెల్యే గోరంట్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ఆనాటి అమరవీరుల త్యాగాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం హర్ ఘర్ తరంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు చప్పా చిన్నరావు, దుద్దుపూడి రామకృష్ణ, దుద్దుపూడి రమేష్, బొప్పన నానాజీ, పెండ్యాల రామకృష్ణ, గారపాటి నాగేశ్వరరావు, బొప్పన శ్రీను, సోమేశ్వరరావు, యలమటి రామకృష్ణ, కోటిపల్లి చంద్రశేఖర్, హీరా సింగ్, కొల్లి దుర్గాప్రసాద్, ఇమంది శివరామకృష్ణ, తిరుపతి రాము, చాముండ్రి నాని, జనసేన శ్రీను, అవినాష్, చక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి



17 కుటుంబాలకు రూ.13.44 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, ఆగస్టు 15:** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి 17 మంది బాధిత కుటుంబాలకు మొత్తం రూ.13,44,471 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అనారోగ్యంతో బాధపడుతూ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరితగతిన సహాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.సీఎంఆర్ఎఫ్ సాయంతో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందుల నుంచి బయటపడుతున్నామని లబ్ధిదారులు తెలిపారు. సకాలంలో ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యేకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.చెక్కులు అందుకున్న వారిలో ఎటపాక మండలానికి చెందిన చేకూరి దుర్గచౌదరి, మాదినేని బానుశ్రీ, గాదెసుల మంగ; కూనవరం మండలానికి చెందిన బెల్లం శ్యామ్‌సుందర్, ఇర్పాని వెంకటలక్ష్మి, బల్ల సరోజిని, ఆబూరి లక్ష్మి; రంపచోడవరం మండలానికి చెందిన సూరిశెట్టి కృష్ణ, సుజ్జల మంగారత్నం, కుంజం గంగరాజు; వై.రామవరం మండలానికి చెందిన ముచ్చర్ల సూరిరాజు; గంగవరం మండలానికి చెందిన చుండ్రు సూర్యకుమార్ దొర, మంగార మారుమ్మ; దేవీపట్నం మండలానికి చెందిన మడి బొజ్జమ్మ, తాతపూడి అక్కమ్మ; అడ్డతీగల మండలానికి చెందిన గంటా కాంతకుమారి; రాజవొమ్మంగి మండలానికి చెందిన యెల్లా లక్ష్మణుడు ఉన్నారు.కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, సొసైటీ చైర్మన్, క్లస్టర్ ఇన్‌చార్జి ముప్పన కేశవ, నియోజకవర్గ మహిళా విభాగం ప్రతినిధి ముప్పన సావిత్రి, గంగవరం మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కనిగిరి సుబ్బారావు, దేవీపట్నం మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ల చంటిబాబు, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగాధర్, ఐటీడీపీ ప్రతినిధి కుటుంబరెడ్డి, మాజీ సర్పంచ్ చీడిపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్పీ 3వ పటాలం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కాకినాడ, పెన్ పవర్ ఆగస్టు 15: కాకినాడ జిల్లా 3వ పటాలం ఏపీఎస్పీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా కమాండెంట్ కె. నవీన్ కుమార్,పద్మ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా కమాండెంట్ కె.నవీన్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటాన్ని, దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు.గత 80 ఏళ్లలో విద్య, వ్యవసాయం,అంతరిక్షం, క్రీడలు,శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశం స్వయం సమృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందన్నారు.

2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో నేటి విద్యార్థుల పాత్ర కీలకమని కమాండెంట్ పేర్కొన్నారు. విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. పెద్దలను గౌరవిస్తూ సమాజం, ప్రకృతి, సంస్కృతి, భాషలు, వివిధ వర్గాలను గౌరవించాలని పిలుపునిచ్చారు. దేశం పట్ల ప్రేమ, బాధ్యత, గౌరవ భావన ప్రతి విద్యార్థిలో ఉండాలని అన్నారు.నేటి విద్యార్థులే రేపటి భారతదేశ భవిష్యత్తని,వారు విద్యావంతులుగా, నైపుణ్యవంతులుగా,బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. వికసిత్ భారత్ కేవలం ప్రభుత్వ లక్ష్యం కాదని, ప్రతి భారతీయుడి సమిష్టి బాధ్యత, కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 2047 నాటికి బలమైన, విద్యావంతమైన, స్వయం సమృద్ధి, సమగ్ర, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.వేడుకల్లో భాగంగా వివిధ పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఎస్. దేవానందరావు,అసిస్టెంట్ కమాండెంట్లు జి.ఎస్.చంద్రశేఖరరావు,ఎస్. మన్మథరావు, పాఠశాల ప్రిన్సిపాల్, హెడ్‌మాస్టర్, విద్యార్థులు, తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.






03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**గంగవరం, పెన్ పవర్ ,ఆగస్టు 15:** 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలోనూ హనుమాన్ ఆటో యూనియన్ వద్ద తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు ,మండల పరిషత్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఎంపీపీ కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం ,పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ వీర్రాజు తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే దొర మామిడి సచివాలయంలో మండల వ్యవసాయ అధికారి కె విశ్వనాథ్ గంగవరం సచివాలయంలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కె గోపీనాథ్ ,మర్రిపాలెం పంచాయతీలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ విశ్వనాథ్, మొల్లేరు ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో చైర్పర్సన్ పాము అర్జున పలు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వతంత్ర ఉద్యమం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ సర్పంచులు కలుముల అక్కమ్మ ,బుల్లియమ్మ ,వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు కే సిద్దు ,సత్యవేణి, పావని, పీసా ఉపాధ్యక్ష కార్యదర్శులు శివరామకృష్ణ, చిన్ని బాబు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ స్టేడియం వద్ద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 15:** స్థానిక మున్సిపల్ స్టేడియం వద్ద శ్రీనివాస్ యాదవ్, వియ్యపు సతీష్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యాపురం అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా చల్లా శంకర్రావు మాట్లాడుతూ దేశంలో యువత మంచి మార్గంలో పయనిస్తూ దేశ అభివృద్ధికి వారి వంతు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కింతాడ భూలోకేశ్వరరావు ల, టి, శ్రీనివాస్ యాదవ్, వియ్యపు సతీష్, వియ్యపు కిట్టి, హరి , బత్తిన విజయ్ కుమార్, శ్రీకృష్ణ యాదవ్ సంఘం అధ్యక్షులు జానా కేశవ్, పట్నాల అంజిబాబు, బొట్టా వీరబాబు, గౌరవ అధ్యక్షులు, నొడగల సుద, అశోక్, తురాల చిన్నారావు, అల్లు సత్యబాబు, యునియాడ్స్ శ్రీను, శివ, రాజా కోటేశ్వరరావు పిల్లి శ్యామ్,పడాల శ్రీను, నీలపాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఎంసి అధికారులు, ఉద్యోగులకు సేవా పురస్కారాలు




**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఆగస్టు 15:** స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నీటి సంరక్షణ, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఆర్ఎంసికి చెందిన 59 మంది ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అవార్డులను ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజవల్లి, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జి.వి.ఎస్. ఎన్.మూర్తి, ఎంహెచ్ఓ ఎ.వినూత్న, మేనేజర్ అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, అకౌంటెంట్ ఆర్.నాగమణి, సీఎంఎం వి.రామలక్ష్మి, ఈఈలు ఎం.వి.కె.మాధవి, మదర్షా అలీ, డిప్యూటీ సిటీ ప్లానర్ పి.నాయుడు, ఇతర ఆర్ఎంసి అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సేవకు గుర్తింపుగా ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగి అవార్డులు

-కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు



**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు15.** ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందించినందుకు కూనవరం మండలానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగి ప్రశంసా అవార్డులు అందుకున్నారు.80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగి అవార్డులను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తాసిల్దార్ ధర్మేందర్,డిప్యూటీ ఎంపీడీవో జగన్నాధ రావు,జూనియర్ అసిస్టెంట్ చక్రి,చూచిరేవుల గూడెం గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్ కిరణ్, ఉత్తమ ఆరోగ్య మిత్ర సర్వేశ్వరరావు వీరి సేవలను కొనియాడి అవార్డులు అందజేశారు.ప్రభుత్వ పథకాల అమలులో,ప్రజలకుఅందుబాటులో ఉంటూ సేవలు అందించినందుకు వీరిని ప్రభుత్వం గుర్తించింది.ఈ సందర్భంగా మండల ప్రజలు,ప్రజా ప్రతినిధులు అవార్డు గ్రహీతలను అభినందించారు.

# పేదలకు అండగా సీఎం సహాయ నిధి

17 కుటుంబాలకు రూ.13.44 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, ఆగస్టు 15:** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి 17 మంది బాధిత కుటుంబాలకు మొత్తం రూ.13,44,471 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అనారోగ్యంతో బాధపడుతూ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరితగతిన సహాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.సీఎంఆర్ఎఫ్ సాయంతో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందుల నుంచి బయటపడుతున్నామని లబ్ధిదారులు తెలిపారు. సకాలంలో ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యేకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.చెక్కులు అందుకున్న వారిలో ఎటపాక మండలానికి చెందిన చేకూరి దుర్గచౌదరి, మాదినేని బానుశ్రీ, గాదెసుల మంగ; కూనవరం మండలానికి చెందిన బెల్లం శ్యామ్‌సుందర్, ఇర్పాని వెంకటలక్ష్మి, బల్ల సరోజిని, ఆబూరి లక్ష్మి; రంపచోడవరం మండలానికి చెందిన సూరిశెట్టి కృష్ణ, సుజ్జల మంగారత్నం, కుంజం గంగరాజు; వై.రామవరం మండలానికి చెందిన ముచ్చర్ల సూరిరాజు; గంగవరం మండలానికి చెందిన చంద్రు సూర్యకుమార్ దొర, మంగార మారుమ్మ; దేవీపట్నం మండలానికి చెందిన మడి బొజ్జమ్మ, తాతపూడి అక్కమ్మ; అడ్డతీగల మండలానికి చెందిన గంటా కాంతకుమారి; రాజవొమ్మంగి మండలానికి చెందిన యెల్లా లక్ష్మణుడు ఉన్నారు.కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, సొసైటీ చైర్మన్, క్లస్టర్ ఇన్‌చార్జి ముప్పన కేశవ, నియోజకవర్గ మహిళా విభాగం ప్రతినిధి ముప్పన సావిత్రి, గంగవరం మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కనిగిరి సుబ్బారావు, దేవీపట్నం మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ల చంటిబాబు, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగాధర్, ఐటీడీపీ ప్రతినిధి కుటుంబరెడ్డి, మాజీ సర్పంచ్ చీడిపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు పురస్కారాలు










**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 15:**80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలో విశిష్ట సేవలందించిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు శనివారం రంపచోడవరం లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సేవా పురస్కారాలను అందజేశారు. గంగవరం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్స్ పుండరీనాథ్ రాంబాబు జగదీష్ అలాగే మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు కు సేవా పురస్కారాలు లభించాయి. వారు ప్రజలకు అందజేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి, శాసనసభ్యురాలు శిరీష దేవి, జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఓ ఎస్ డి జవాలీ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా పురస్కారాలను అందజేశారు. ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న వారిని ఎంపీపీ కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,జనసేన అధ్యక్షుడు సిద్దు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, తాసిల్దార్ శ్రీనివాస్ ,మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్ ,అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ గజేంద్ర కుమార్ ,ఎస్సై వెంకయ్య పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## దేశభక్తి, క్రమశిక్షణ, నిష్పక్షపాతంతో విధులు నిర్వర్తించాలి

: ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 15:** దేశభక్తి, క్రమశిక్షణ, నీతి, నిజాయితీ, నిష్పక్షపాత వైఖరితో పోలీసులు విధులు నిర్వర్తించాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, సూచించారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ జి. బిందు మాధవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో ప్రతి పౌరుడికి బాధ్యత ఉందని తెలిపారు. దేశభక్తి ఒక్కరోజుకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో బాధ్యతాయుతమైన ప్రవర్తనలో ప్రతిబింబించాలని సూచించారు.పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ దేశసేవను గౌరవంగా భావించి ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో నీతి,నిజాయితీ, క్రమశిక్షణ, నిష్పక్షపాత వైఖరి, దృఢ సంకల్పం ఎంతో ముఖ్యమన్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా చూడటమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.అన్యాయం,అక్రమం, నేరాలను నిర్భయంగా ఎదుర్కొని చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజలతో మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని, చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న బలమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.యువత దేశ భవిష్యత్తుకు పునాదులని, దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ ఏఆర్ ఎస్. శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి.సత్యనారాయణ, డీటీఆర్బీ ఇన్‌స్పెక్టర్ బి.రాజశేఖర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీనివాసరావు, పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ ఎ. సన్యాసిరావు, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, కార్యాలయ పరిపాలనాధికారి ఎం.వి.వి. సత్యనారాయణ మూర్తి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాల్స్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**కాకినాడ పెన్ పవర్, ఆగస్టు 15:** కాకినాడ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాల స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న కిర్లంపూడి తహసీల్దార్ కె సాయికిరణ్,



**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు,15:** కిర్లంపూడి తహసీల్దార్, కె సాయికిరణ్ జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక అవ్వడమే కాకుండా, శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కిర్లంపూడి మండలంలో కె సాయికిరణ్ అందించిన విశిష్ట సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ తహసీల్దార్ గా ఎంపిక చేయడం పట్ల సాయికిరణ్ సంతోషం వ్యక్తం చేశారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న కె సాయికిరణ్ ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఎం ఈ ఓ లు,టి జోసెఫ్, మక్కా చిన్నారావు,తహసీల్దార్,కె సాయికిరణ్, ఏపీఓ, నాయుడు, ఏపిఎం,శరకణం వేదకుమారి, డిప్యూటీ ఎంపిడిఓ ఎస్ వి సుబ్బారావు, సూపరింటెండెంట్ ప్రసాద్,మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ,మండల బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు,జనసేన నాయకులు గంధం ప్రభాకర్ మండలంలోని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు ఉత్తమ ఎంపీడీఓగా ఎంపికైన హరికృష్ణకు అభినందనలు తెలియజేశారు.